ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో. వ్యంగ్య చిత్రాలతో. తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
విజయవాడ
మంగళవారం
7-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 61
సంచిక: 35
పుటలు: 4
వెల: 18 పైసలు

ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేటు

దినపత్రిక —	0—18 పైసలు	
ఆదివారంనాడు వెలువడు పత్రికతోకూడా	18 పైసలు	
	విడియు ద్వారా	పోస్టు ద్వారా
పరమర్యురమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు —	రు. 31—40	35—00
మూడునెలలకు —	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 5—40	—

8నుంచి సమ్మె: రైల్వే ఉద్యోగులకు కేంద్ర కార్యాచరణ సంఘం పిలుపు

'మా ఆవిడకీ నాకూ విడిన తగవు వచ్చిందంటే చాలు పళ్ళాల విగరటం మా యింట్లో మామూలే!'

న్యూఢిల్లీ, మే 6: ఈ నెల 8వ తేదీ నుంచి సమ్మెచేయవలసిందిగా రైల్వే ఉద్యోగుల పోరాటానికి సంబంధించిన జాతీయ సమన్వయ మండలి కార్యాచరణ సంఘం రైల్వే ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

కార్యాచరణ సంఘం నేడొక ప్రకటన చెయ్యూ, మన కొర్కెలపై సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి చేసిన ప్రయత్నాన్ని ప్రభుత్వమొందనైనా ఖరిస్తే విఫలమయ్యాయనీ పేర్కొంది. "మే 8వ తేదీ ఉదయం 6 గంటలకు సమ్మె ప్రారంభం కావాలి. ఆరోజు ఉదయం 6 గంటలకు కావడంతో భారతీయ రైల్వేలలోని అన్ని పనులూ ఆగిపోతాయి. రైళ్ళను ఆ తర్వాత పెద్ద స్టేషనులలో నిలిపి వేయాలి"అని ప్రకటనలో పేర్కొన్నారు.

వివిధ రాజకీయ పార్టీలు, జాతీయకార్మిక సంఘాలు, కేంద్ర ఉద్యోగులకు సంఘాలు పూర్తి మద్దతు యిస్తామని హామీ యిచ్చారనీ, శ్రామికవర్గమంతా తమతో ఉన్నదనీ రైల్వే ఉద్యోగులకు తెలిపారు.

రైల్వే ఉద్యోగుల కోర్కెలపై న్యాయ సమ్మతమైన పరిష్కారంకుదిరి దానిపై రైల్వే ఉద్యోగుల పోరాటానికి చెందిన జాతీయ సమన్వయ సంఘం సంతకం చేసే వరకు సమ్మెకొనసాగగలదని ప్రకటనలో స్పష్టం చేశారు.

శ్రీమతి ముత్తుపై వంగ్గురు ఎం.ఎల్.ఎ.ల విమర్శ

మద్రాసు, మే 6: డి. ఎం. కె. కు రాజీనామాచేసినట్లు, మంత్రిపదవి నుంచి తొలగించబడిన శ్రీమతిసత్యవాణిముత్తు పేర్కొన్న పదిమంది డి. ఎం. కె. శాసన సభ్యులలో ముగ్గురు, ఒక పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఆమె ప్రకటనను నిన్న తిరస్కరించారు. వీరంతరూ హరిజన కులానికి చెందినవారు.

వారి రాజీనామా లేఖలు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నెడుంజెళియన్‌కు పంపబడుతున్నాయని శ్రీమతి ముత్తు నిన్నవిలేఖరులతో చెప్పడం జరిగింది.

హరిజనులకు సంబంధించిన కొన్ని అత్యవసర కోర్కెలను తెలిపే ఒక సమిష్టి దరఖాస్తుపై యితరులతోపాటు తాను కూడా సంతకం చేయడం జరిగిందని, ఆ కోర్కెను ఆమోదించకపోతే పార్టీకి రాజీనామా యిచ్చి ప్రతిపక్షంలోకూర్చుంటామని ఆ దరఖాస్తులో పేర్కొన్నామని, శ్రీమతి ముత్తు ఈ దరఖాస్తును తమ స్వార్థలక్ష్యాల కోసం ఉపయోగించు కుంటారని తాము ఎన్నడూ భావించలేదని ఈ ముగ్గురు శాసనసభ్యులలో యిద్దరు పేర్కొన్నారు.

ఆ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుడు నిన్న ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధిని కలులుకున్నారు. ముఖ్యమంత్రి వైఖరి తమకు పూర్తిగా సంతృప్తి కలిగించిందని వారు చెప్పారు.



రైల్వే నాయకుల విడుదలకు, బేషరతుగా చర్చలకు కేంద్ర కార్మిక సంఘాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 6: ప్రభుత్వం తాను అనుసరిస్తున్న ప్రమాదకరమైన సంఘర్షణా పూర్వక మార్గం నుంచి వెనక్కు తగ్గి అరెస్టు చేసిన వారిని విడుదల చేసి, మే 8 న రైల్వే సిబ్బంది తలపెట్టిన సమ్మెను నివారించడానికి బేషరతుగా తిరిగి సంప్రదింపులు ప్రారంభించాలని కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల ప్రతినిధులు నేడు విజ్ఞప్తి చేశారు.

రైల్వే పోరాట జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణసంఘంతో సమిష్టిగా సమావేశమైన అనంతరం వారు ఆ విజ్ఞప్తి చేయడం జరిగింది.

రైల్వే కార్మికులు సమ్మె చేయకుండా వుండజాలని పరిస్థితిలోకి వస్తే, కార్మికోద్యమం యీపనిత్తు, న్యాయ సమ్మతమైన రైల్వే కార్మికుల పోరాటాన్ని బలపర్చగలదని వారోక ప్రకటనలో హెచ్చరించారు.

సమ్మె పోరాటాలకు వ్యతిరేకంగా సైనిక బలగాల వినియోగం జరగదన్న హామీలను ఉల్లంఘించి, ప్రజాస్వామిక సంప్రదాయాలకు విరుద్ధంగా రైల్వే కార్మికుల పోరాటాన్ని అణచివేయడం కోసం సైన్యాన్ని, సరిహద్దు భద్రతాదళాన్ని, ప్రాంతీయ సైన్యాన్ని పిలవడం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది.

మాల్డా, తదితర కేంద్రాలలో ఈ బలగాలు రైల్వే కార్మికులపై జరిపిన కాల్పులను ఈ సమావేశం ఖండించింది.

విజ్ఞప్తిపై సంతకాలు చేసిన వారిలో ప్రధానులు ఎస్. ఎం. బెనర్జీ (అఖిల భారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య) కె. జి. శివాప్పన (ఎ. ఐ. టి. యు. సి.) ఆర్. సి. ప్రధాన్ (హెచ్. ఎం. ఎస్.), డి. బి. తెంగడి (బి. ఎం. ఎస్.) వి. పి. సింగ్ (ఎం. ఎం. పి.) వెన్నారు.

రిజర్వు బ్యాంకు సిబ్బంది సుద్దతు

రైల్వే పనివారల కొర్కెలను, మే 8 వ తేదీనుంచి వారు తలపెట్టిన నిరవధిక సమ్మెను ఎ. ఐ. ఆర్. బి. ఇ. ఎ. అనుబంధ సంస్థ అయిన రిజర్వు బ్యాంకు ఉద్యోగులసంఘం పూర్తి మద్దతును ప్రకటించింది. అరెస్టులను ఖండిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని బేషరతుగ సంభాషణలు తిరిగి ప్రారంభించాలని సంఘం కోరింది.

అణచివేత చర్యలు ఉపసంహరించక పోతే, రిజర్వుబ్యాంకు ఉద్యోగులు కూడా మిగిలిన శ్రామిక వర్గంతో కలసి ఆందోళనలో దూకగలరని సంఘం హెచ్చరించింది.

ఒరిస్సాకు ప్రాంతీయ సైన్యం రాక

భువనేశ్వర్, మే 6: రైల్వే సిబ్బంది సమ్మె బుధవారంనుం. ప్రారంభమయ్యే సందర్భములో అవసరమైతే స్థానిక అధికారులకు సహాయంగా వుండడానికి ప్రాంతీయ సైనిక దళాలు నిన్నటి ఇక్కడకు వచ్చింది.ముందు జాగ్రత్త కోసం రాష్ట్ర ప్రభుత్వం వీరిని రప్పించినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

గుజరాత్‌కు ప్రాంతీయ సైనిక విభాగం రాక

అహమ్మదాబాద్, మే 6: పశ్చిమ రైల్వే అధికారులకు రైళ్ళు నడపడంలో సహాయపడడానికోసం ప్రాంతీయ సైనిక విభాగం (100) ఒకటి అజ్మీర్‌నుంచి ఇక్కడికి వచ్చింది.

ఆగ్రా, మే 6: యు. పి. సోషలిస్టుపార్టీ పోటువల్ల ఫిరోజాబాద్‌లో కాలధర్మం చెందారు వయస్సు 50. శ్రీ బ్రిజరాజసింగు అధ్యక్షుడు గుంజ్లు

దక్షిణ ఆహార మండలం పునరుద్ధరణకు గట్టి యత్నం

కొచ్చిన్, మే 6: దక్షిణ ఆహారమండలం పునరుద్ధరణ సమస్యపై చర్చలకు, ఎచ్చే ఖరీప్ పంటకాలం తర్వాత ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రుల సమావేశం జరపాలని కేంద్రం ఉద్దేశిస్తున్నది.

"ఈ విషయంలో తుది నిర్ణయానికి ముందు మేము వివిధ అంశాలను పరిశీలించవలసివుంది" అని కేంద్ర వ్యవసాయ శాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడిచ్చుట నిరేకరుల సమావేశంలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడులు, తమకుగల పెద్ద మొత్తం మిగులు ధాన్యాలతో చాలా పెద్దకొరతతో వున్న కేరళకు సహాయపడవచ్చు. నీరికి గల బియ్యం మిగులును కేరళతో పంచుకొనే విషయంలో మేము చేయగలంతా చిత్తశుద్ధిని ఈ రెండు రాష్ట్రాలమీద చేయగలం" అని కూడా ఆయన అన్నారు.

దక్షిణ ఆహార మండలం పునరుద్ధరణ జరిగితే కేరళలో రేషన్ దుకాణాలకు సన్నబియ్యం చేయడానికి కేంద్రం పూచీపడుతున్న ఆహార కేరళ ప్రభుత్వానికి కలదని శ్రీ షిండే ఉదాహరిస్తూ "మేము మా వాగ్దానాలకు కట్టుబడి వుంటాము. కాగా ఆంధ్ర—తమిళనాడు కలిసి కేరళ అవసరాలు తీర్చగలవని నేను భావిస్తున్నాను" అని చెప్పారు.

రైల్వే సమ్మె పరిణామాలు గురించి ప్రస్తావిస్తూ, కేరళలోను, ఇతరగు రాష్ట్రాలలోను తగినన్ని ఆహార ధాన్యాలు నిల్వలుకలవని, ఆవి నాలుగైదు నెలలవరకు కేరళ అవసరాలను తీర్చగలవని వివరించారు.

తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్ర, యు. పి. హర్యానా, పంజాబులలో మిగులు బియ్యంకలవని, ఆ రాష్ట్రాలలో కేరళ ముఖ్యమంత్రి పంపగలిగి ప్రభుత్వం కాలాను కొనుగోలు చేయవచ్చునని, అలా కొనుగోలుచేసినవాని రవాణాకు తాము సమ్మతించగలమని, కేంద్రం కోటాను మించి ఈ మొత్తాలు కొనుగోలు చేసుకోవచ్చునని కూడా మంత్రి శ్రీ షిండే అన్నారు.

అధికారుల జాడ ఎరుగని ప్రభుత్వం!

చండీఘర్, మే 6: హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వపు పబ్లిక్ వర్క్స్ శాఖకు తన 75 మంది విభాగ అధికారులు ఎక్కడ వున్నారో లేక ఎక్కడ నియోగించబడ్డారో తెలియదు.

"కనిపించకుండా పోయిన" ఈ అధికారుల పేరు ఆ శాఖ సీనియారిటీ జాబితాలో కనిపించడం, వారెక్కడ వున్నారో రికార్డుల నుంచి తెలియకుండా పోవడంతో ఈ వాస్తవం వెలుగులోకి వచ్చింది.

పబ్లిక్ వర్క్స్ శాఖ ఒక ప్రముఖ దినపత్రికలో ఈ విషయం ప్రకటిస్తూ తాము ఎక్కడున్నది, లేదా ఎక్కడ విధు మించబడింది 15 రోజులలోగా తెలియ చేయకపోతే, వారు సర్వీసులోలేరని భావించ బడుతుందని సీనియారిటీ జాబితానుంచి వారి పేర్లు తొలగించబడతాయని హెచ్చరించింది.

పాక్-చైనా రోడ్డు మునక

రావల్పిండి, మే 6: భారీ మంచుగడ్డలు విరిగి పడిన కారణంగా యిక్కడకు ఉత్తరంగా 640 కిలోమీటర్ల దూరాన గల హుంజా నదిలో ఆనకట్ట లాంటిది ఏర్పడి ఒక సరస్సు ఉత్పన్నమైనదని, పాకిస్తాన్‌ను చైనాతో కలిపే కరకోరం రహదారికి ఆవరోధం ఏర్పడిందని పాకిస్తాన్ రెలివిజన్ నిన్న తెలియజేసింది.

1800 మీటర్ల వంతెన, 450 మీటర్ల రోడ్డు ఏడు కిలోమీటర్ల పొడవైన ఈ సరస్సులో పది కిలో మీటర్ల లోతుకు నీటిలో మునిగిపోయిందనీ పాక్ రెలివిజన్ పేర్కొన్నది.

ఉత్తరకరకోరంలోని మోస్కోండుమంచి ఈ మంచుగడ్డ గతనెల విరిగిపడడం జరిగిందనీ, అది విరిగిపడినప్పుడు ఆరుగురు వ్యక్తులు మరణించారు.

నిపుణులచే రైల్వేల ఆర్థిక పరిస్థితి పరిశీలన: మిశ్రా సూచన

న్యూఢిల్లీ, మే 6: వివిధ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రైల్వేల ఆర్థిక వ్యవసాయ నిపుణుల సంఘం పునపరిశీలించ వలసిన అవసరం వున్నదని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడిక్కడ చెప్పారు.

సబ్—ఎడిటర్స్‌గిల్డ్‌తో సమావేశంలో ప్రశ్నలకు సమాధానమిస్తూ, 190 కోట్ల రూపాయల లోటుతో తాము రైల్వేబడ్జెట్ సమర్పించి నెలలోజులు మాత్రమే గడిచాయని ఆయన అన్నారు. ప్రయాణికుల రుసుములు రవాణారుసుములు చాలా ఎక్కువగా ఉన్నాయని అంటున్నారని, పరిస్థితి ఎలా చక్కదిద్దాలో తమకు అర్థం కావడంలేదని ఆయన పేర్కొన్నారు.

కార్మికులు కోరిన ఎనిమిది కోర్కెలలోను ఆరింటిని ప్రభుత్వం ఈపరికే ఆమోదించిందని శ్రీ మిశ్రా చెప్పారు. వీటివల్ల రైల్వేలపై అదనంగా 84 కోట్ల రూపాయల మేరకు భారం పడుతుంది. మిగిలిన రెండు కోర్కెలు బోనస్‌కు, ప్రభుత్వ రంగసంస్థల వేతనాలస్కేళ్ళతో సమానత్వానికి సంబంధించినవి.

బోనస్‌సమీక్షా సంఘం తనంతతానుగా రైల్వే ఉద్యోగులతో సహా ఉద్యోగులందరి కోర్కెలను పరిశీలిస్తున్నదని, అందువల్ల ఈ సమస్యను చర్చించడానికి తగిన సమయం రాలేదని సంప్రదింపులకు హాజరైన సంఘంతో తాము చెప్పవలసివచ్చిందని శ్రీ మిశ్రా అన్నారు.

వేతనాల సమానత్వం సమస్యను గురించి ప్రస్తావిస్తూ రైల్వే కార్మికులు ప్రభుత్వ రంగం సంస్థలలోనివారికన్నా హెచ్చుప్రయోజనాలను అనుభవిస్తున్నారని శ్రీ మిశ్రా అన్నారు. పారిశ్రామిక వివాదాల శాసనంకింద వచ్చే ప్రయోజనాలను వారుకోరుతున్నారని రైల్వే సర్వీసు నిబంధనలక్రింద లభించే ప్రయోజనాలను పుంచుకోదలచారని,ప్రభుత్వ రంగం సంస్థలలో వేతనాల సమానత్వం కోరుతున్నారని ఆయన చెప్పారు అంతటి భారాన్ని మోయగలస్థితిలో రైల్వేల ఆర్థిక పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు.

జాతీయ రైల్వేపనివారల సమాఖ్య (ఎన్. ఎస్. ఐ. ఆర్) ఒప్పందంపై సంతకంచేయగోరితే ప్రభుత్వం వైఖరి ఏమిటని అడగ్గా ఒప్పందంపై సంతకం చేయడానికి ఎన్. ఎస్. ఐ. ఆర్. యిష్టపడితే, చట్టబద్ధమైన పరిష్కారానికి పట్టుబడితే ప్రభుత్వం నిరాకరించజాలదని శ్రీ మిశ్రా వివరించారు.

ఆహారధాన్యాలు, బొగ్గు, యితరము డీ పదార్థాలవంటి అత్యవసర వస్తువుల రవాణాకు పదివేల ట్రక్కులను రప్పించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ట్రక్కులపై రవాణా చేసిన వాటికి సబ్సిడీ యివ్వవలసి వస్తుందా అన్న అంశాన్ని రైల్వేమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని శ్రీ మిశ్రా మరోక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

—:o:—

ఢాకా, మే 6: బంగ్లాదేశ్ సైన్యం దేశవ్యాపితంగా దాడులు చేసి 150 మందిని అరెస్టు చేసి, పెద్దకమొత్తాలలో ఆయుధాలు మందు గుండు స్వాధీనం చేసుకుంది.

రైల్వే సమ్మెకు వ్యతిరేకంగా బొంబాయిలో ఊరేగింపు

బొంబాయి, మే 6: ఈ నెల 8వ తేదీన రైల్వే ఉద్యోగులు తలపెట్టిన సమ్మెకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సుమారు 300 మంది ప్రదర్శకులు నేడు బొంబాయి సెంట్రల్ స్టేషన్‌కు ఊరేగింపుగా వెళారు. ఈ ప్రదర్శకులకు ఏ రాజకీయ పక్షంగాని, ఏ సంస్థగాని మద్దతు ఉన్నట్లు లేదు—వీరు "రైల్వే సమ్మెను ఉపసంహరించుకోండి" "ప్రజలకు సహాయం చేయండి" అనే నినాదాలు వ్రాసిన అట్టలను పట్టుకున్నారు.

ఇలాంటి ప్రదర్శన జరగడం యిదే ప్రథమమే అని అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ నెల 3వ తేదీన 'బొంబాయి బంద్' జరపాలని వామపక్ష కార్మిక నాయకులు ఇచ్చిన పిలుపును తిరస్కరిస్తూ, బొంబాయిలోని కొన్ని ప్రాంతాలలో ప్రజలు ముందుకు వచ్చారు. కాఫీ, భోజన హోటళ్ళు తెరవారు. శివార్లలోని చిన్న ఫ్యాక్టరీలు పని చేశాయి. నేటి ప్రదర్శనకు మే 3వ తేదీనాటి ప్రజల చర్యకు పోలిక ఉన్నదని అధికారులు అంటున్నారు.

నేడు పశ్చిమ రైల్వేలో శివారు సర్వీసులు మామూలుగా నడుస్తుందున పశ్చిమప్రాంతం శివార్లలోని వార ఎలాంటి ఇబ్బందులకు గురికాలేదు. అంటే సెంట్రల్ రైల్వే ప్రాంతంలోని బస్ స్టేషన్‌లలో మాత్రం ప్రజలు విపరీతంగా ఉన్నారు.

పశ్చిమ, సెంట్రల్ రైల్వేల జనరల్ మేనేజర్లు నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తో సంప్రదింపులు జరిపారు.

హైద్రాబాద్ జైలులో రైల్వే ఉద్యోగుల నిరాహార దీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6: కార్మిక నాయకులని మూకఉమ్మడిగా అరెస్టుచేసి, అణచివేత విధానాన్ని ప్రభుత్వం విచ్చలవిడిగా అనుసరిస్తున్నందుకు నిరసనగా చంచల్‌గూడా జెయిల్లో డెటినియ్యాలుగావున్న 21 మంది రైల్వే ఉద్యోగులు నేడు 24గంటల నిరాహార దీక్షసాగించారు."అని, దక్షిణ మధ్య రైల్వే మండలం సమన్వయ కమిటీ కన్వీనరు శ్రీ ఎ. వి. కె. చైతన్య నేడిక్కడ తెలియజేశారు.

అప్రమత్తంగా వుండి, ప్రభుత్వదుష్ప్రచారానికి తప్పుదారిపట్టకుండా వుండవలసిందని కార్మికులను శ్రీ చైతన్య ఉద్బోధించారు.

దుష్ప్రచారం సాగించుతున్నందుకు ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు.

సమ్మెని నూరుశాతం జయప్రదం చేసేందుకే, ప్రచారం జన్మాలు సాగుతున్నట్లు దక్షిణమధ్యరైల్వేలోని వివిధ కేంద్రాలనుంచి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది అని ఆయన పేర్కొన్నారు.

న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పెడచెవిని పెట్టింది గనుక త్రోసివేసింది గనుక ఇక సమ్మె అనివార్యం అయింది,అని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వం రెచ్చగొట్టే ధోరణి అవలంబిస్తున్నప్పటికీ సమ్మెని కార్మికులు ప్రశాంతంగా సాగిస్తారనటంలో తమకెట్టి సందేహమూ లేదు అని ఆయన పేర్కొన్నారు.

ఎం. వి. గవర్నరుకు శస్త్రచికిత్స

న్యూఢిల్లీ, మే 6: శ్రీ ఎన్. ఎన్. సిన్హా మధ్యప్రదేశ్ గవర్నరుకు నేడిచ్చట వెల్లింగ్టన్ నర్సింగ్‌హోంలో శస్త్రచికిత్స జరిగింది. ఆపరేషన్‌జయప్రదమైనట్లుడాక్టర్లు చెప్పారు. శ్రీ సిన్హా వయస్సు 76.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే: 6: విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 103.6 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

నష్ట పరిహారం కోరని మిగులు భూములు పేదలకు పంపిణీ: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6: ఆంధ్రప్రదేశ్ భూమి గరిష్టపరిమితి చట్టంలోని నిర్ణయించబడిన గరిష్ట అపరిమితికి మించిన భూములున్నవారు,దానికిఏలాంటి పరిహారం అడగకుండా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి యిచ్చివేసినట్లయితే భూమిలేని నిరుపేదలకు వాని ప్రభుత్వం పంచగలదని ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు నిన్న రాత్రి సిరిపెల్లలోని సర్వోదయ కార్యకర్తల సభలో చెప్పారు.

ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీమాదల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సమస్యను గురించి రాష్ట్ర మంత్రి వర్గం ఈ మధ్యనే చర్చించిందని, ఇందు నిమిత్తం అవసరమైతే ప్రస్తుతం చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం సిద్ధంగానే వుందని ముఖ్యమంత్రి చెప్పారు.

దేవిడిరెడ్డి గూడెంలో నంద ఎకరాల భూమిని శ్రీ మద్ది వెంకటనారాయణరెడ్డి అయిదేసి ఎకరాల చొప్పున 20 మంది నిరుపేదలకు దానం చేశారు. ముఖ్యమంత్రి వ్యవసాయదారులకు పిలుపు పంపిచ్చారు.

హరిజనులకు గృహనిర్మాణ కార్యక్రమం క్రింద ఒకటిన్నరకోట్ల రూపాయలను ఈ ఏడాది ప్రభుత్వం కేటాయించిందని, వచ్చే రెండేళ్లలో హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేయదలచిందని ముఖ్యమంత్రి చెప్పారు. భూమిలేని నిరుపేదలకు మిగిలిన బంజరు భూములను ఆరుమాసాలలోగా పంచిపెట్టగలమని కూడా ఆయన అన్నారు.

రైతులపట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధనుగూర్చి చెబుతూ విద్యుత్ కొరత వున్నప్పటికీపంపుల క్రింద పంటలు రక్షించడానికి ప్రభుత్వం ఏ విధంగా సమర్థవంతు సరఫరా చేయగలదో వివరించారు. మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి ఇంతవరకు ఒకలక్ష కుటుంబాలకు ప్రభుత్వం భూములు హరిజనులకు పంచిపెట్టిందన్నారు.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమన్నారు.

శాసనసభ్యుడు శ్రీ వలపాయి గోవర్ధనరెడ్డి షోహూర్ ప్రాదేశిక పంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెబుతూ నల్గొండ జిల్లాలో రస్తాలు, రవాణా సౌకర్యాలు పెంచాలని కోరారు.

ముగుగోడు పంచాయతీ సమితి వైస్ చైర్మన్ శ్రీ వి. పుల్లారెడ్డి సాగునీటిరాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించారు. పార్లమెంటుసభ్యుడు శ్రీ టి. రామకృష్ణారెడ్డి సీపీఐ నాయకులు వ్యవసాయానికి హామీగా ఉపయోగపడేట్లు లోన్లు యాలన్నారు.



గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. పాడ్యమి 1974 వ సం. మే 7 మంగళవారం
మంగ: బహుళ పాడ్యమి: వ. 2.38, విశాఖ వ. 11.37. వర్జ్యం: వ. 3.50 మొదలు 5.32 వరకు.

1974 వ సం. మే 8 బుధవారం
బుధ: బ. విదియ : వ. 3.25, అనూరాధ : వ. 12.59 వర్జ్యం : రా. 7.02 మొదలు 8.46 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముం కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. పాడ్యమి
మంగళవారం

భుట్టో కొత్త వైఖరి

—:o:—

పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ భుట్టో వైఖరి ఎప్పుడు ఏ విధంగా మారుతుందో చెప్పడం కష్టం. కొంతవరకు ఈ మారగల శక్తి పాకిస్తాన్ విధానాలు మారటానికితోడ్పడిందనవచ్చు. అమెరికా సంయుక్తరాష్ట్రాలతో మిలిటరీ ఒప్పందం చేసుకున్న పాకిస్తాన్ హఠాత్తుగా చైనాకి దగ్గర అవగలిగింది; సోవియట్ యూనియన్ వద్దకూడా ఆయుధ సహాయం పొందగలిగింది. శ్రీ భుట్టో ఇటీవల "న్యూయార్క్ టైమ్స్" పత్రికకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ రేడియో పాకిస్తాన్ ద్వారా ప్రసారం అయింది కూడా. భారతదేశంతో "సహకరించటా"నికి తాము ఇష్టపడుతున్నట్లు శ్రీ భుట్టో ప్రకటిస్తున్నారు. పాకిస్తాన్ అభివృద్ధి చెందటం మంచిదే కాదని భారతదేశం భావించరాదని ఆయన వాదిస్తున్నారు. పాకిస్తాన్ అవతరణకి ముందు, తరువాత జరిగినదంతా గుర్తుతెచ్చుకున్నవారికి ఈ వాదం వింతగా కనిపించక మానదు. కమ్యూనిస్టు రాజ్యాలకి వ్యతిరేకంగా తయారుచెయ్యబడిన మిలిటరీ ఒప్పందంలో చేరినప్పుడు కూడా పాకిస్తాన్ అధిపతులు తమకి నిజమయిన శత్రువు భారత దేశమే అని ప్రకటించేవారు. ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే ఏమిటో ఎరుగని పాకిస్తాన్ ప్రజకు తమని ఏలే నియంతలకి ఎదురుతిరగవచ్చు; బంగ్లాదేశ్‌గా తూర్పు పాకిస్తాన్ లేక తూర్పు బెంగాల్ విడిపోవటం దీనికొక నిదర్శనం. బంగ్లాదేశ్ అవతరణ తరువాత ఉపఖండం పరిస్థితులు మారాయని. భారతదేశం తన ధోరణిని మార్చుకొనటం అవసరమని శ్రీ భుట్టో అన్నారు ఈ సందర్భంలోనే ఆయన పాకిస్తాన్ బంగ్లాదేశ్ మధ్య స్నేహం అధికం కావచ్చునని సూచించడం గమనించతగిన విషయం. ఈ సూచన వెనుక కొంత బెదిరింపు ఉందనిపిస్తుంది. సోవియట్ యూనియన్‌తో సంబంధాలని మెరుగు పరచుకొనటానికి పాకిస్తాన్ ఇష్టపడుతున్నదని శ్రీ భుట్టో అంటున్నారుట. శ్రీ భుట్టో ఆధిపత్యం కింద ఏదయినా జరుగవచ్చు.

భారత్‌తో సమస్థాయి సంబంధాలు : భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, మే 5 : భారత్‌తో సహజీవన సూత్రం ప్రాతిపదికపై సమాన హోదాతో సంబంధాలు నెలకొల్పుకోవాలని తమ దేశం వాంఛిస్తున్నదని పాకిస్తాన్ ప్రధాని భుట్టో చెప్పారు.

"న్యూయార్క్ టైమ్స్" పత్రిక విలేఖరికి భుట్టో ఇచ్చిన ఇంటర్వ్యూను పాక్ రేడియో నేడు ప్రసారంచేసింది.

పాకిస్తాన్‌లో జరుగుతున్న పరిణామాలు విజయాలు, పుంజుకుంటున్నబలం— ఇవన్నీ తన 'ప్రయోజనాలకు వ్యతిరేకమని భారత్ భావించకపోతే ఉభయదేశాల మధ్య ఫలప్రదమైన సహకారం సాధించడం కష్టమేమీ కాదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌మంత్రి ఎవరైనా అమెరికాకుగాని, ఫ్రాన్సుకుగాని ఎప్పుడువెళ్ళినా పాకిస్తాన్ ఆయుధాలకోసం ప్రయత్నిస్తున్నదని భారత్ పార్లమెంటులో ప్రశ్నలు రావడం, భారతదేశం కూడా ఆయుధశక్తిని పెంచాలని సూచనలు రావడం పరిపాటిగావున్నదన్నారు.

భారతదేశం రష్యా నుంచి అపారంగా ఆయుధాలు తెచ్చుకుంటున్నప్పటికీ తామేమీ ఆందోళన చెందడం లేదని భుట్టో అన్నారు.

బంగ్లాదేశ్ ఆవిర్భవించిన తరువాత ఉపఖండంలో మమేకమైన మార్పు వచ్చిందని అందువల్ల భారత్ వైఖరి కూడా మారవలసి వున్నదని ఆయన చెప్పారు. పాకిస్తాన్‌లో రాజ్యాంగపరంగా కాక ఇతరత్రా సత్సంబంధాలు నెలకొల్పుకోవాల్సిన దోరణులు బంగ్లాదేశ్‌లో తలయెత్తినవని, త్వరలోనే ఇవి కార్యరూపం ధరించగలవని కూడా ఆయన అన్నారు. రష్యాతో సత్సంబంధాలు నెలకొల్పుకోవడానికి తాము విశేష ప్రాధాన్యత నిస్తున్నామన్నారు.

—:o:—

ఎన్.జి.ఒ. నాయకునికి కత్తిపోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 6 : ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ. ల సంఘం హైదరాబాదు నగరవిభాగం కార్యదర్శి శ్రీ ఎ. మార్యారావును ఈ నెల 1వ తేదీ రాత్రి గం. 10—30 కి ఎవరో కత్తితోపొడిచి, ఆయనవద్దగల సంచిని ఎత్తుకు పోయారని ఈ విభాగం అధ్యక్షుడు శ్రీ వి. రమణయ్య తెలియజేశారు. అప్పుడు శ్రీ మార్యారావు యూనియన్ కార్యాలయం నుంచి ఇంటికి నడుతున్నారు. ఈ సంఘటన వలన గూడాలని ప్రభుత్వ ప్రింటింగు ప్రెస్సువద్ద నరిగింది ఈ సంఘటన శ్రీ మార్యారావు జీతం రు240 లు. ఆఫీసుకారణం వెవులుంది. కొన్ని యూనియన్ కాగితాలు ఉన్నాయి. ఆయనకు ఉస్మానియా ఆస్పత్రిలో వేశారు.

కడప నుండి ముగ్గురాళ్ల పొడి రవాణాకు వ్యాగనుల కొరత

కడప, మే 6: పై కప్పు పుష్ప వ్యాగనుల కొరత వలన యిక్కడ కొన్ని వేల టన్నుల ముగ్గురాళ్ల పొడి నిల్వ వుండిపోయింది.

వ్యాపారులు ఆరు నెలలుగా వేచి వున్నప్పటికీ వారికి వ్యాగనులు కేటాయించబడలేదు. పలు మార్లు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నప్పటికీ, రైల్వే అధికారులు హామీయిచ్చి వున్నప్పటికీ తొందరగా వ్యాగనులు ఎచ్చేంబార్గం కనిపించడంలేదు. ఎక్కువ రేట్లు చెల్లించబడే, రవాణా చేయకపోతే చెడిపోయే సరుకులను మాత్రము ముందు రవాణా చేసేందుకు రైల్వేలు శ్రద్ధ వహించుండడమే యిందుకు కారణమని తెలుస్తున్నది.

జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ, ప్రస్తుత్య మేర్పడిన వ్యాగనుల కొరత పరిస్థితి ఇంకే మాత్రం కొనసాగినా పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలను మూసివేయవలసి వస్తుందని, వేలాది కార్మికులకు పనులు లేకుండా పోతాయని ఆందోళన కలుగుతున్నదని అన్నారు.

కడప జిల్లాలోని ముగ్గు రాళ్ల రవాణా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

—:o:—

ఫ్రెంచి అధ్యక్షపదవికి ఎన్నికలు

పారిస్, మే 6 : ఫ్రెంచి అధ్యక్షపదవికి తొలి రవుండు ఎన్నికలలో సోషలిస్టు ఫ్రాంకోయిస్ మిట్టరాండ్ 44 శాతం వోట్లతో గెలిచినట్టు కంప్యూటర్ అంచనాలవల్ల తెలుస్తోంది.

ఆర్థికమంత్రి వాలెరీ గిస్కార్‌డి ఎస్టాంగ్ 33 శాతం వోట్లతో ద్వితీయస్థానంలో వచ్చారు. గాలిస్ట్ అభ్యర్థి జాక్స్ బాండెల్‌మాన్ 14 శాతంవోట్లతో మూడవస్థానంలో వచ్చారు.

మే 19న జరిగే రెండవరవుండుఎన్నికలలో వీరిద్దరి మధ్యప్రధమైన పోటీ వుంటుంది.

లైన్‌మెన్ పోస్టుమెన్లకు సెలెక్షన్ గ్రేడ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 5 : లైన్‌మన్లకు, పోస్టుమన్లకు ప్రమోషన్ల అవకాశాలు ఎక్కువ చేసేందుకుగాను సెలక్షన్ గ్రేడును ఏర్పాటు చేయడానికి తంతితపాలా మండలి అంగీకరించింది.

నిన్న ఉపసంఘం తంతితపాలా శాఖకు చెందిన రెండు సిబ్బంది సమాఖ్యలతో జరిపిన చర్చలలో ఈ అంగీకారం కుదిరింది.

వేతనమండలి సిఫార్సు చేసిన సెలక్షన్ గ్రేడుల వల్ల సిబ్బందికి ఏమీ ప్రయోజనం లేదని సమాఖ్యలో వెల్లడించిన అభిప్రాయాన్ని పరిశీలించడానికి కూడా మండలి అంగీకరించింది.

—:o:—

కార్మికులకు బకాయి వేతనంగా రు. 75 లక్షలు

బొంబాయి, మే 6 : యూనైటెడ్ స్టీమెంటు కంపెనీకి చెందిన సుమారు 1200 మంది కార్మికులు వేతనాల బకాయిల కింద 1962 ఏప్రిల్ ఒకటి నుంచి రు. 75 లక్షలు పొందు తున్నారు. పారిశ్రామిక కార్మికుల వివాద చరిత్రలో ఇంత పెద్ద మొత్తం బకాయి వేతనాల కింద రావడం ఇదే ప్రథమం, మహారాష్ట్ర పారిశ్రామిక ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు ఫలితం ఇది.

—:o:—

బీహారులో విద్యుత్ కొరత

పాట్నా, మే 6 : బీహారులో బొగ్గు కర్షన్ ఆయిల్ నిల్వలు తగ్గిపోవడంతో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి బాగా తగ్గినట్టు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

శ్రీ రత్నపాల్ డి. షా. ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య కొత్త అధ్యక్షులు.

ద్రవ్యోల్బణం నివారణ మార్గం

గౌహతి, మే 6 : ఆహారధాన్యాల ధరలను క్రమబద్ధంగా వుంచడానికి పేదవర్గాలకుసహాయపడేవిధంగా పటిష్టమైన పంపిణీ వ్యవస్థ ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయడంకన్నా మార్గమని ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధర్ ఇక్కడ స్పష్టంచేశారు.

అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయకుండా కొంతకాలంపాటు దానిని నిర్వహించకపోతే ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం సాధ్యమవదని కూడా ఆయన అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సభలో ప్రసంగిస్తూ శ్రీ ధర్ వివరించారు. ఆయన అని వార్యమైన కారణాలవల్ల రాలేకపోయినందున, ఆయన ప్రసంగాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. సిన్హా చదివి వినిపించారు.

—:o:—

నేపాల్‌కు కంచి శ్రీ శంకరాచార్య ఆగమనం

రాక్సాల్, మే 6 : కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య నిన్నను ఇక్కడకు రాగానే ఘనమైన స్వాగతం లభించింది. రాక్సాల్‌నుంచి కాలినడకను వారంరోజులలో ఆయన ఇక్కడకు వచ్చారు. నేపాల్‌రాజులాస్యోనం మీద ఆయన వారంరోజులు ఖట్మాండులో వుంటారు.

దేశంలోసోషలిస్టుప్రభువులు: జనసంఘ్ నాయకుని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6: దేశంలో యిప్పుడు సంస్థాపాదీశులు లేనప్పటికీ కొత్తగా సోషలిస్టు ప్రభువులు బయలుదేరుతున్నారని రాష్ట్ర జనసంఘ్ మహాసభ రెండవ రోజు సభలో ఆర్థిక పరిస్థితిపై తీర్మానాన్ని బలపరుస్తూ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. రామారావు అభివర్ణించారు. ఆర్థిక పరిస్థితిపై తీర్మానాన్ని శాసనమండలి సభ్యుడు శ్రీ వి.రామారావు ప్రతిపాదించారు.

దేశంలో యిప్పుడు ప్రతి 54 మందికి ఒక బిచ్చగాడున్నాడని ఆయన అన్నారు. 1953 లో రాష్ట్రం ఏర్పడిన సమయంలో 40 కోట్ల రూపాయల బుణం వుంటే యీనాడు రాష్ట్రానికి 1366 కోట్ల బుణం వున్నదని ఆయన నిమర్శించారు.

రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని తొలగించకపోతే గుజరాత్, బీహార్‌ల పరిస్థితి యిక్కడ తలయెత్తుతుందని తీర్మానంలో హెచ్చరించారు.

జనసంఘ్ మహిళా మహాసభకు శ్రీమతి జాపూడి హైమవతి అధ్యక్షత వహించారు. కుటుంబానికి నిర్ణయించే భూమి గరిష్ట పరిమితి నుండి స్త్రీ ధనాన్ని మినహాయించాలని మహిళా మహాసభ విజ్ఞప్తి చేసింది.

సినిమాలలో కనబడుతున్న అసభ్య అసహ్యకర చుశ్యాలను తొలగించటానికై భారతీయ జీవిత విధానంలోను, సాంప్రదాయాలలోను విశ్వాసం గల స్త్రీలకు స్థానం యివ్వాలని జనసంఘ్ మహిళామహాసభ విజ్ఞప్తి చేసింది.

1971 లో గరీబీహటావో నినాదం బయలుదేరిన సమయంలో రు. 44.75 ఖరీదుచేసే 20 అత్యవసర సరుకులు యీనాడు 100 కు అమ్ముతున్నారని, ధరలను తగ్గించటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మహిళా మహాసభ విజ్ఞప్తి చేసింది.

పురపాలక సంఘ పాఠశాలల నిర్వహణ

హైదరాబాదు, మే 6 : రాష్ట్రంలోని పురపాలక సంఘాలు అదీనంలోగల పాఠశాలలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో వాటికి మారుశాసనం గ్రాంటు ఇవ్వాలని శాసన మండలి సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు శ్రీ పి. భుజంగరావు పురపాలక శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడును కోరారు.

ఈ పాఠశాలలను స్వాధీనం చేసుకునే వ్యవహారంపై ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తోందని త్వరలోనే ప్రభుత్వం ఒకనిర్ణయంకు రగలదని మంత్రి చెప్పినట్లు పై సభ్యులు నిన్న ఒక ప్రకటనలోతెలిపారు.

కర్నూలు, కడప కాల్వల కింద మెట్ట పంటలకు నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : కర్నూలుజిల్లాలో తుంగభద్ర దిగువ, కాలువ కర్నూలు, కడప కాల్వల క్రింద మెట్టపంటల రక్షణకు మే 1 నుంచి మరోక పదిరోజులపాటు కాలువలో నీరు పంటలకు లభింప చేయటానికి ముఖ్యమంత్రి అంగీకరించారని నీటిపారుదల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కర్నూలు జిల్లాలోను, రాయలసీమలోను జాతీయ రహదారుల పథకం క్రింద 30 లక్షల రూపాయల కేటాయించిన మొత్తాన్ని పెంచి, అక్కడవని నిలిచిపోకుండా బాగా జరగడానికి వీలయినంత ద్రవ్యాన్ని కేటాయించాలని నీటిపారుదల మంత్రి శ్రీయుతసంజీవయ్య, శాసన సభ్యుడు శ్రీ శేషన్న నిన్న ముఖ్యమంత్రికి విన్నవించారు.

"బ్రహ్మ" తరువాత ఎవరు?

జానపద చిత్రాలకు విలువను తెచ్చినది ప్రేక్షకులలో ఆసక్తిని పెంచినది ఒకఆచార్య మాత్రమే అనడం వుచితం. ఆ రోజులలో ఆయన చిత్రం వస్తున్నదంటే ప్రజల వేయికండ్లతో ఎదురుచూచే వాళ్ళు. రేడియో టర్న్ పద్దు క్యూ వరుసలో గంటల తరబడి నిలబడి టిక్కెట్లు కొనేవారు.

జానపదాలకు జోరు తగ్గింది. ఆయన వాటి లోటుకిసాటిగా మానేశారు. ఆయనను ప్రేక్షకులు "జానపద బ్రహ్మ" అని ముద్దుగా పిలిచేవారు. ఆయన జానపదాలను వదలేసిన తరువాత, ఎందరు ఎన్ని అలాంటి చిత్రాలను రూపొందించినా వాటికి విలువ రాలేకపోయింది.

మళ్లీ జానపదాలకు ఒక మంచిదశ రావాలంటే "బ్రహ్మ" పూనుకోవలసిందే. త్వరలో ఒక కథ, సీరిడి చిత్రాన్ని ఆయన ఆరంభించవచ్చు. "జానపద బ్రహ్మ" అంటే నిజలాచార్య గారే

దినఫలం

7-5 1974 మంగళవారం
శక సం. 1896 వైశాఖ మాసం 17

★ మేషం:—మీరు శ్రమపడినా ఫలితం దక్కదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

★ వృషభం:—ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

మిథునం—వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

★ కర్కాటకం: — వృత్తిలో ఆదాయం బాగుంటుంది. మీకు విషయాలను తెల్పుకొంటారు. విలువ వస్తువులు కొంటారు.

★ సింహం:—ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలుతగవు. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగుంటాయి.

★ కన్య:—వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలు వింటారు.

★ తులా:—భాగస్వాములతో కలసి వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ వృశ్చికం:—మీ కార్యక్రమాల్లో ఆటంకాలతో లభిస్తుంది. విలువ వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

★ ధనుస్సు: —మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత ఏర్పడుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

★ మకరం:—నూతన విషయాలను తెల్పుకొంటారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

★ కుంభం:—అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

★ మీనం:—వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

— మ హే ష్

4843 కోట్లు పెట్టుబడితో 1974-75 వార్షిక ప్రణాళిక

న్యూఢిల్లీ, మే 6 : 1974—75 వార్షిక ప్రణాళికను పార్లమెంటుకు సమర్పించేరు. ఈ ప్రణాళిక అమలుకై మొత్తము రు. 4843.68 కోట్లు పెట్టుబడి పెట్టాలనీ దేశంలో వస్తూత్పత్తిని అయిదు శాతం నుంచి ఆరు శాతం వరకు అధికం చేయాలని తలపెట్టారు.

ఐదవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో పెట్టుబడి పెట్టదలచుకున్న ఈ మొత్తం 1933—74 సవరణాళికకై చేసిన ఖర్చుకంటే 20 శాతం ఎక్కువ.

వ్యవసాయ, పరిశ్రమల రంగాలలో నిర్ణీత లక్ష్యాలను సాధిస్తేనే యిప్పుడు తలపెట్టిన అభివృద్ధి రేటు సాధ్యం కాగలదని ప్రణాళిక పత్రం తెలిపింది.

ధరల పెరుగుదల, పరిశ్రమలలో స్తబ్ధత, నాలుగవ ప్రణాళిక లక్ష్యాలను సాధించడంలో వచ్చిన లోపాల దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ వార్షిక ప్రణాళిక ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలనీ, అయిదవ ప్రణాళిక మౌలిక లక్ష్యాలను, సాధించే విధానాలు, చర్యలు తీసుకోవాలని తలపెట్టింది.

ధరల పరిస్థితి క్లిష్టంగా ఉన్నదని పేర్కొంటూ, ఈ రంగంలో సుస్థిరత నెలకొనే సూచనలు ఇంకా కనిపించడం లేదని, ప్రణాళిక పత్రం తెలిపింది. 1973—74 లోకు ధరలు 22.6 శాతం పెరిగాయి.

లోటుదారీ ద్రవ్య విధానాన్ని 1974—75 బడ్జెట్‌లో సూచించిన రు. 125 కోట్లకు పరిమితం చేయడానికి ప్రభుత్వ ఖర్చుపై గట్టి నిఘా ఉంచాలనీ, బడ్జెట్‌లో పేర్కొన్న మొత్తానికి మించి లోటు వచ్చే దోరణి కనిపించినప్పుడు, దానిని అదుపు చేయడానికి సముచితమయిన విధాన నిర్ణయాలు తీసుకోవాలనీ వార్షిక ప్రణాళికా పత్రం సూచించింది. రానున్న మాసాలలో రిజర్వు బ్యాంక్ పరపతి బిగింపు విధానాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కూడా పేర్కొన్నది.

రాజ్యాంగ సవరణ బిల్లులు: వచ్చే వారంలో లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ మే 6 : కొన్ని భూసంస్కరణల చట్టాలను పరిరక్షించడానికి, శాసన సభ్యులతో బలపంతంగా రాజీనామా చేయించే పద్ధతిని నివారించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో వచ్చే వారంలో చర్చకు తీసుకోగలరని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు సభలో ప్రకటించారు.

ఈ బిల్లులను ప్రతిపాదించడానికి ముందు ప్రభుత్వం ప్రయత్నాలలో సంప్రదిస్తోంది బాపూడేవని శ్రీ అటల్ బిహారీవాజ్‌పాయ్ పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగుల సమ్మె నిర్ణయం దృష్ట్యా, ధరల పెరుగుదల సమస్య దృష్ట్యా ఏర్పడిన ప్రస్తుత సంక్షోభ్య మగుసే వరకు లోక్‌సభ నిరంతరాయంగా సమావేశం జరగాలని శ్రీ సమర్‌గుహ కోరారు.

క్రైం పిక్చర్లు చూశాక దోపిడీకి బయలు దేరిన యువకుని నిర్బంధం

హైదరాబాద్, మే 6 : ఇంగ్లీషు, హిందీ సినిమాలు చూసి దోపిడీలు ఎలా చేయాలో ప్రాక్టీసు చేసుకుని, తగిన సామగ్రి సాధనాలు సంచుల నిండా నింపుకుని సముచిత వేషధారణలో (సినిమాలలో మోస్తరుగా) ఒక నగల దుకాణం దోచడానికి బయలుదేరిన 21 ఏండ్ల యువకుడు ఆనేరం చేయకముందే పోలీసులకు చిక్కిపోయిన. ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

అతనిపేరు సుధాకరరెడ్డి. దృడకాయుడు నిలువెత్తు. అతను చూసిన ఆంగ్లచిత్రంలోజేంబర్ దయబాలిక్, హిందీ చిత్రాలు జగునా, హిమ్మత్. ఇతను ఒకరైల్వే కాన్‌స్టబుల్ కుమారుడు. తండ్రి మరణించిన పిదప జహనుమావద్ద 'బాయ్స్‌టౌన్' లో చేరి స్కూలు విద్యముగించాడు. తల్లి ఒక వ్యాపారస్తుని వద్ద పని చేస్తున్నది. ఆమె యిచ్చిన డబ్బుతో థియేటర్లలో ఉదయపు ఆటలు చేయించి నడ్డుపడ్డాడు.

ఈ మధ్య ఈ మూడు చిత్రాలు చూసి దోపిడీ అయినా సాగించి బ్రతకాలని నిశ్చయించాడు.

నుదురు నీలం—నలుపు రంగు మూటలు కుట్టించుకున్నాడు. ఒక కాల్ తయారు చేయించాడు. రకరకాల చిన్న కత్తులు, డ్రాటి నట్టాలు, కట్టింగ్‌స్టూల్, ప్రిమ్రోజ్ దయిలరు, ఛేంజు, కాన్వాస్ పాదరక్షలు, లక్కీ నిక్కరు చేసుకున్నాడు. కళ్లద్దాలు తగిలించాడు. ముఖానికి కవచం తొడిగాడు చేతి తొడుగులు ధరించాడు.

సికింద్రాబాదులో జనరల్ బజారు ప్రాంతంలో ఒక నగల దుకాణం చూశాడు. దానికి ప్రవేశమార్గాలు అన్నీ తెలుసుకున్నాడు. మొన్న రాత్రి ఇవన్నీ ధరించి సంచులలో పని ముట్లు వేసుకుని సైకిల్‌రిక్షా ఎక్కి బయలు దేరాడు.

కాని దారిలో బన్సీలాల్‌పేట కమాండర్ద ఇద్దరు కాన్‌స్టేబుల్స్ మహమద్ ఫజల్‌ఖాన్, పుష్పమియాన్, విన్నాపి అనుమానంపై అతన్ని ప్రశ్నించసాగారు. సంచులు తనికి చేయబోయేసరికి పారిపోసాగాడు. పోలీసులు సంబంధించారు. దారిలో మరో కాన్‌స్టేబుల్ చేక్ కాసింఖాన్ ఎదురొచ్చి అతన్ని పట్టుకున్నాడు. నిర్బంధంలో వుంచారు. అతనికథ అంతావిన్నారు. పోలీసు డిప్యూటీ కమిషనరు ఎన్. ఎన్. మూర్తి, గాంధీనగరంలో ఆయన నివసిస్తున్న గదికెళ్లి చూశారు.

క్రమ్రం అన్ని గురించి ఇంకా దర్యాప్తు జరుగుతోంది.

—:o:—

తంతి, తపాలా సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాదు, మే 6 : అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్యలు సంతోషే నిమిత్తం చేయాలని కోరుతూ, రైల్వే కార్మికుల సమ్మె సంఘీభావంగా మే 7న మధ్యాహ్నం నిరసనప్రదర్శన నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ తంతి ఉపాలాకాశ కార్మికులు నిర్ణయించారు.

విద్యుత్ శాఖ ఆఫీసర్స్, జంట నగరాల సభ్యులు సంఘం సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

సమగ్ర జవుళి విధానం: ప్రభుత్వం వివరణ

న్యూఢిల్లీ, మే 6 కంట్రోలు వస్త్రాలు, నూలు ఉత్పత్తికి, ధరలకు సంబంధించి ప్రభుత్వం తన విధాన నిర్ణయాలను ఇదివరకే ప్రకటించింది. సమగ్రజవుళి విధానంలోని ఇతర అంశాలను ప్రభుత్వం త్వరకుగా పరిశీలిస్తుంది. ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలియజేశారు. జవుళి పరిశ్రమలో పెద్ద వాణిజ్య సంస్థలు అధిక మితంగా ప్రవేశించడానికి అనుమతించే విషయం పరిశీలనలోలేదని సభవారికి స్పష్టం జరిగింది.

ఇలా వుండగా నేడు ఏడాది పొడవునా రెండవ వారంలో చెన్నపట్నంలోవున్న ధ.ల ప్రతిపాదికగావున్నత్తి వ్యయం 1968 నాటి నిర్ణయించిన రరలపై సూచీగా పెరిగినట్లు భారతీయ ప్రత్తి సమాఖ్య ప్రభుత్వానికి విన్నవించింది. ఈ విషయం కూడా లోక్‌సభలో నేడు తెలియజేయబడింది.

సింగపూరు నమూనాదీపలో మూకుమ్మడి హత్యలు

సింగపూర్, మే 6: ఇక్కడకు 1.6 మైళ్ల దూరంలో గల సెంటోసా అనే దీవిలో 14 అస్థిపంజరాలు బయటపడినవి. ఇక్కడ మూకుమ్మడి హత్యలు జరిగి వుండవచ్చునని భావించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ హత్యలు ఏడాదిన్నర క్రితం జరిగి వుండవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

కడప నుండి ముగ్గురాళ్ల పొడి రవాణాకు వ్యాగనుల కొరత

కడప, మే 6: పై కప్పు పుష్ప వ్యాగనుల కొరత వలన యిక్కడ కొన్ని వేల టన్నుల ముగ్గురాళ్ల పొడి నిల్వ వుండిపోయింది.

వ్యాపారులు ఆరు నెలలుగా వేచి వున్నప్పటికీ వారికి వ్యాగనులు కేటాయించబడలేదు. పలు మార్లు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నప్పటికీ, రైల్వే అధికారులు హామీయిచ్చి వున్నప్పటికీ తొందరగా వ్యాగనులు ఎచ్చేంబార్గం కనిపించడంలేదు. ఎక్కువ రేట్లు చెల్లించబడే, రవాణా చేయకపోతే చెడిపోయే సరుకులను మాత్రము ముందు రవాణా చేసేందుకు రైల్వేలు శ్రద్ధ వహించుండడమే యిందుకు కారణమని తెలుస్తున్నది.

జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ, ప్రస్తుత్య మేర్పడిన వ్యాగనుల కొరత పరిస్థితి ఇంకే మాత్రం కొనసాగినా పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలను మూసివేయవలసి వస్తుందని, వేలాది కార్మికులకు పనులు లేకుండా పోతాయని ఆందోళన కలుగుతున్నదని అన్నారు.

కడప జిల్లాలోని ముగ్గు రాళ్ల రవాణా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

—:o:—

కట్టకిందిపల్లె మల్లేశ్వర దేవాలయ పునరుద్ధరణ

కట్టకిందిపల్లె, మే 6: కనిగిరి తాలూకా (పొదిలి) కట్టకింది పల్లెలో శ్రీ శ్యామలా కామాక్షీసమేత మల్లేశ్వరస్వామి దేవాలయ పునరుద్ధరణకు కృషి జరుగుతున్నది.

శ్రీ పురిమి అప్పారయ్యసెట్టి భార్య శ్రీమతి లక్ష్మమ్మ (మద్రాసు) ధ్వజస్తంభ స్థాపనకుగల ఖర్చు సర్వము భరించేందుకు వాగ్దానం చేశారు.

భక్తులు విరాళాలిచ్చి యీ దేవాలయ పునరుద్ధరణకు తోడ్పడవలసిందిగా పునరుద్ధరణ కమిటీవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ ఎన్. తిప్పలుగుప్త అధ్యక్షులుగాను, శ్రీ చల్లా అబ్బారయ్యగుప్త ఉపాధ్యక్షులుగాను, శ్రీ కొత్త శివరామయ్యగుప్త కార్యదర్శిగాను, శ్రీ కారంసెట్టి వెంకటేశ్వర్లుగుప్త సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ ఇమ్మడిసెట్టి సూర్యరత్నం గుప్త కోశాధికారిగాను కార్యనిర్వాహక సంఘం ఏర్పాటు చేయబడినది. ఈ సంఘంలో 20 మంది సభ్యులు కూడా వున్నారు.

ఆంధ్రపత్రిక విజయవాడ కార్యాలయ సిబ్బంది వజ్రోత్సవ వేడుకల సభలో ఉపన్యసిస్తున్న మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి, వేదికపైన వున్నవారు వరుసగా శ్రీయుతులు బాలాంత్రపు రజనీకాంతరావు (ఆకాశవాణి డైరెక్టరు.) మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య.

నేడే పేడే !!

పేడే సైరాలజీ గమనించడానికి చాలా గమ్మత్తుగా వుంటుంది.

వీలునామా నోటీసు

Will Case No. 1/74

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా మామిడికుదురు రిజిస్ట్రేషను సబ్ డిస్ట్రిక్టులో చేరిన పెదపట్నంగ్రామం కాపురస్తుడు మిస్టీ సూర్యనారాయణమూర్తి తన తాలూకు యావత్తు చర స్థిరాస్తులు తన అనంతరం తన భార్యకు, ఐదుగురు కుమారులకు సంక్రమింపజేయుచూ తే. 10.6.1973 ది ని వీలునామా రిజిస్ట్రేషను చేయకుండా తే. 28.7.73 ది న చనిపోయినాడని చెప్పుచూ సదరు మామిడికుదురు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో తే. 13.2.74 దిన దాఖలు చేసిన వీలునామా విషయమై విచారణ జరిపి దానికి రిజిస్టరీ చేయవలసినదిగా కోరుచూ దరఖాస్తు చేస్తూయున్నారు. సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఈ నోటీసుతో తే.2.6.74 ది ఉదయం 11 గంటలకు విచారణ జరుపబడును. గాన సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఆక్షేపణ చేయదలచిన వారు సదరు వాయిదా నాటికి స్వయంగా గాని అధికారము పొందిన వకీలు ద్వారాగాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. సాక్ష్యములను సమ్మనులు చేయించుకొనగోరువారు వాయిదా తేదీకి ముందుగా హాజరయి సమ్మనులు చేయించుకొనవచ్చును.

మామిడికుదురు తే.1.5.1974. } వి. చిట్టెయ్య, సబ్‌రిజిస్ట్రార్.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ చట్టం ప్రకారము స్థాపితం)
మద్రాసు డివిజనల్ ఆఫీసు/SSS

మద్రాసు డివిజనల్ ఆఫీసు/SSS వారిచే కె. అప్పారావు లోనిజముపై జారీ చేయబడిన నెం. 43111335 గల పాలసీ పోయినదని నోటీసు వచ్చినందున, యీ ప్రకటన తేదీ లగాయతు ఒక నెలలోగా ఎట్టి ఆక్షేపణలు దాఖలుకాని యెడల డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

ఎస్. జి. సుబ్రహ్మణ్యం,
సీనియర్ డివిజనల్ మేనేజరు.
మద్రాసు. 4—5—74.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనములశాఖ

చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము
హైదరాబాద్—500004.

టిఎన్ టెండరు నోటీసుకు సవరణ

No. 13685/T1/T.A1/74-6
Dt. 17—4—'74

టెండరు నోటీసు "నం 13685 T1/TA1/74 తేది 19—2—74"ను పాక్షికముగా మార్చుచేయుచు, ఈ క్రింద తెలుపబడిన విధముగా సవరించబడినది.

టెండరు షెడ్యూల్సు కొరకు ధరఖాస్తు తీసుకొను ఆఖరు తేది: 31.5.74
టెండరు షెడ్యూల్సు 7—6—74 నుండి
అమ్మబడు తేదీలు 12—6—74
టెండర్సు తీసుకొనబడు ఆఖరు తేది 4.7.74

మిగిలిన నిబంధనలలో ఎట్టి మార్పులేదు.

కె. కృష్ణమోహన్‌రావు,
చీఫ్ ఇంజనీరు (అర్మభి) హైదరాబాదు.

భారత ప్రభుత్వము

తంతి & తపాలా శాఖ

శ్రీకాళహస్తియందు గల టెలిఫోన్ ఎక్సుచేంజి భవనమునకు విస్తరణ పనులు, లోపలివు మరియు వెలిపైపు సర్వీసులతో సహా చేయుటకునూను, తేదీ 13—5—74 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి.&టి) హౌస్. నెం. 3—4—847, బర్కత్‌పురా, హైదరాబాద్—27 (ఏ.పి.) వారిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఇందుకు చెందిన టెండరు ఫారములు మరియు షరతులు పొందగోరువారు వానిని తేది 10—5—74 సా. 3 గంటల వరకు పని దినములలో యేపాడైనను, పెట్టు ఒకటికి రు. 10 — + 3% ఎస్. టి. చెల్లించి, మరియు ఒరిజినల్ కరెంటు ఇన్‌కంటాక్సు సర్టిఫికేటు మరియు ఎస్‌టిస్మెంటు నిదర్శనము దాఖలుపర్చి, పొందవలెను. వివరములకు తేది 17—4—74 మరియు 1—5—74 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 7,0,99,/74

అంధ పచిత వారపత్రిక చదవండి!

శ్రీ శైల దేవస్థానం

ప్రకటన

Rc No. 3149/73 A2

శ్రీశైల దేవస్థానములో తాత్కాలికముగా పని చేయుటకు 'అధ్యాపక' మరియు హెడ్ అర్చక ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నది.

ఉద్యోగము పేరు	ఖాళీల సంఖ్య	జీతము వగైరాలు
1. అధ్యాపక (స్థానాచార్య)	1	రు. 140-3-230 10—280
2. హెడ్‌అర్చక	1	రు. 250 ఫిక్సెడ్

ఒకటవ అయిటములో పై తెలిపిన జీతము గాక అమలులోయున్న అలవెన్సులుఇవ్వబడును. దరఖాస్తులు ఈ క్రింద సంతకము చేసిన వారి చిరునామాకు 31.5.74 లోగా చేరునట్లు పంపవలయును. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో యింటర్వ్యూకు హాజరు కావలయును.

(సం) కె. శేషారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.

అర్హతలు

అధ్యాపక (స్థానాచార్య) పదవికి.

1. సంపూర్ణాంగోగ్యము, దేహపటుత్వము కలిగివుండవలయును.
2. పంచ కావ్యములు చదివి సంస్కృత భాషా జ్ఞానము కలిగి వుండవలయును.
3. శైవాగమము' ననుసరించి కర్మాంగోత్సవము చేయించుటకు అర్హత కలిగి షుమారు పది సంవత్సరములు అనుభవము కలిగినవారు 30—40 సంవత్సరములకు లోబడినవారుగా నుండి సదాచారసంపత్తి కల్గియుండవలయును.
4. కళ్యాణోత్సవము పంచాహ్నిక దీక్షతో జరుపుటకు తగిన యావత్తు హంశముల యందు యాజ్ఞికముగా వచ్చే మంత్రభాగము సుస్వరముతో వచ్చి యుండవలయును. సమయోచిత జ్ఞానము, శ్రావ్యమైన వాగ్ధోరణి కలిగియుండి శైవాగమమునను సరించి ప్రాయశ్చిత్త పటలములోని సంప్రోక్షణ విధానము తెలిసియుండవలయును.
5. పై హంశములయందు సంపూర్ణ అనుభవము కలిగి యున్నట్లు ప్రభుత్వము వారిచే అంగీకరింపబడిన ఆగమ పండితుల కృతముగా తమ ప్రజ్ఞా విశేషములను ప్రదర్శించి దేవస్థానము పరిపాలక వర్గము వారిచే ఎన్నుకోబడవలయును.
6. శైవాగమ పద్ధతిననుసరించి ధ్వజారోహణ అగ్ని ప్రతిష్టల యందు అనుభవము ప్రదర్శింపవలయును.
7. వీటితోపాటు తాత్కాలిక జ్ఞానము, కాలానుగుణ్యముగా, సమయానుకూలముగా ఆస్తిక తత్వమును, శివసారమ్యము, క్షేత్ర మహాత్మ్యమును బోధించి యాత్రికుల మన్ననలకు పాత్రులు కాదగిన ప్రజ్ఞా విశేషము కూడా అవసరము.
8. మహాన్యాసము, నరుక, చమక, పురుష సూక్త్త, శ్రీ సూక్త దశ శాంతులు, పంచోపనిషత్తులు, పంచాంగశాకములు, స్వరయుక్తముగా కంఠస్తముగా నుండవలయును.
9. అవసరమని లోచిన యెడల స్థానికులు శైవవారివలన క్షేత్ర సంప్రదాయములు, ఆచారములను గురించి సలహా పొందుటకు అంగీకరించవలెను.

II హెడ్ అర్చక పదవికి:

1. అర్చక పరీక్షల బోర్డువారిచే జరుపబడిన శైవాగమ ప్రవేశ పరీక్ష యందు కృతార్థులై వుండవలెను.
2. శాస్త్రోక్తముగా, అభిషేకము, రుద్రము, నమక చమకములు సుస్వరముతో పుచ్చరించుటకు వచ్చియుండవలెను.
3. పై జీతాలకు అర్హతలలోని 5 వ అంశము దీనికి కూడా వర్తించును.

పాలకమండలి సమ్మె సమస్యను ప్రధాని పరిష్కరించాలి: అద్వానీ సూచన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 6 : కేంద్రప్రభుత్వం రైల్వేసమ్మె తప్పని పరిస్థితి కల్పించి రాజ్యాంగాన్ని రద్దుచేసినిరంకుశత్వాన్ని స్థాపించదానికి ఎత్తువెస్తోందని తమకు అనుమానంగావున్నదని ఇతిహాభారత జనసంఘ్ అధ్యక్షులు ఎల్. కె. అద్వాని నిన్న సాయంత్రం పత్రికా ప్రతినిధులతో హెచ్చరించారు తెలియజేశారు. ఏవిధంగానైనా సమ్మెప్రారంభం కాకుండా వుండటమే తమ అభిమతమని, సమ్మె గనుక ప్రారంభమైతే వచ్చే అనర్థాలు అందరికీ తెలిసినవేనని ఆయన అన్నారు.

ఫెర్నాండెజ్ మొదలుకొని మిగతా కార్మిక నాయకులందరిని కూడా నిర్బంధంలోంచి వదిలి ప్రధానమంత్రి స్వయంగా ఈ సమస్య పరిష్కరించడానికి కృషి చేయాలని ఇందులో ప్రతిష్టకు సంబంధించింది ఏమీ లేదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మే 6 : రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘానికి చెందిన సభ్యులను అరెస్టు చేశారని, అరెస్టు అయినవారందరిని విడుదలచేసి చర్చలలో పాల్గొనే అవకాశమిస్తే ప్రభుత్వంతో సంప్రతింపులు తిరిగి ప్రారంభించడానికి సమన్వయ సంఘం శతవిధాలా సిద్ధంగానే ఉన్నదని, ఈ సంఘం సభ్యురాలైన శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ గజాదన్ గోఖలేలు పత్రికల వారితో చెప్పారు.

దేశంలో రైలు ప్రయాణాలకు అంతరాయం కలిగించాలన్న ఉద్దేశం తమ సమన్వయ సంఘానికి లేదని వారు చెప్పారు.

సమన్వయ సంఘంలోని సగానికి పైగా సభ్యులు, అధ్యక్షుడు జైలులో ఉన్నారనిఅందు చేత సంప్రతింపులు కొనసాగించడం అసాధ్యమని వారు అన్నారు.

కులకర్ణి విజ్ఞప్తి

బొంబాయి, మే 6 : రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం ప్రతినిధులతో తిరిగి సంభాషణలుప్రారంభించాలని అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నిన్ననొక ప్రకటనలో ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రైల్వే ఉద్యోగుల న్యాయమైన కోర్కెలపై పరిష్కారాన్ని సాధించే దృష్టితో సంభాషణలు తిరిగి ప్రారంభించాలని ఆయన కోరారు.

అరెస్టు చేసిన నాయకులను విడుదల చేసి, సంప్రతింపులు తిరిగి ప్రారంభించవలసిందిగా ప్రధానమంత్రి రైల్వే మంత్రిని కోరే పక్షంలో సమ్మెతేదీని వాయిదా వేసే విషయాన్ని జాతీయ సమన్వయ సంఘం పరిశీలించాలని శ్రీ జార్జి ఫెర్నాండెజుకు తదితర నాయకులకు శ్రీ కులకర్ణి విజ్ఞప్తి చేశారు.

రైల్వేమంత్రి కోరిన విధంగా సమ్మె నోటీసును ఉపసంహరించుకోవలసిందిగా తాను చెప్పడంలేదని ఆయన స్పష్టం చేశారు.

—:o:—

సోషలిస్టుపార్టీ నాయకుల అరెస్ట్

హిస్సార్, మే 6 : రైల్వే ఉద్యోగులు ఈ నెల 8 నుంచి జరుపదలచిన సమ్మె సందర్భంగా సోషలిస్టు నాయకుడు వాజీ ఎం. పి. శ్రీమణిరాం బాగ్రీని, ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ సందీకిశోర్ సోనీని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

——:o:——

మాల్దావద్ద కాల్పులు: రైల్వే ఉద్యోగికి గాయాలు

కటీహార్, మే 6 : ఈశాన్య సరిహద్దు రైల్వేలోని కటీహార్ డివిజన్‌లో మాల్దా వద్ద వ్యాగన్ల దోచుకుంటున్న ఒక గుంపుపై మోస్తున్న రైల్వేరక్షకదళం సైనికుడు కాల్పులు జరిపినప్పుడు ఒకరైల్వేఉద్యోగి గాయపడ్డాడు.

వ్యాగను దోపిడీదారులు పారిపోయారు. కాల్పులు తమమీదనే జరుగుతున్నాయని భ్రమిసిన రైల్వే ఉద్యోగులు ఖంగారు పడిపోయి పనివదానివేశారు, దీనివల్ల రైళ్లు రాక పోకలు 8 గంటలు దెబ్బతిన్నాయి.

——:o:——

తెనాలిలో అరెస్ట్‌లు

తెనాలి, మే 6 : మార్క్సిస్టు నాయకులు ఎస్. బాలగంగాధరరావు, పరుచూరు నాగేశ్వరరావులను, ఉగ్రవాద నాయకుడు చేమూరి సుబ్బారావులను మొన్నరాత్రి అక్కడ రక్షణ నిబంధనల కింద అరెస్టు చేసినట్టు అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కమల్‌కుమార్ నిన్న యిక్కడ పత్రికలవారికి చెప్పారు.

(స్వ.వి)

రైల్వే కార్మికులపై బాష్పవాయువు

మద్రాసు, మే 6 : కోయంబత్తూరు సమీపంలో పొదనూరువద్ద సుమారు మూడు వందలమంది రైల్వే కార్మికులు ఒక రైలును తగులబెట్టడానికి ప్రయత్నించగా పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించారు.

జొలార్‌పేట వద్ద రైళ్ళను ఆడకాయించడానికి గుంపులు రైలు పట్టాలపై బైటాయించగా పోలీసులువచ్చి వారిని చెదరగొట్టారు. అక్కడ పరిస్థితి ఇప్పుడు అదుపులోవున్నదని పోలీసు అధికారులు తెలియజేశారు.

పశ్చిమ రైల్వేలో

బొంబాయి, మే 6 : పశ్చిమరైల్వేలో పనిలోకి చేరుతున్న ఉద్యోగులపై మరికొందరు కార్మికులు అడ్డగించి కొట్టినట్లు సమాచారం చేరింది. ఇలాంటివి సుమారు పది సంఘటనలు జరిగినట్లు అధికారులు చెప్పారు. 10 మంది రైల్వే ఉద్యోగులకు నెలరోజులపాటు కఠిన కారాగారవాసశిక్ష విధించారు.

సమ్మె జరిగితే మామూలుగా కాపలావుండే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద మేరే నుంచి కాపలావారు వుండరని పశ్చిమ రైల్వే అధికారులు నిన్నొక ప్రకటనలో హెచ్చరించారు. అందుచేత కార్మికులు జాగ్రత్తలో ప్రయాణం చేయాలని కోరారు.

గాంధీధామ్‌లో 160 మంది అరెస్టు

గాంధీధామ్‌లో మొన్నర్రాత్రివరకు మొత్తం 164 మంది రైల్వే ఉద్యోగులను అరెస్టు చేశారు. ఇక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.

రాజస్థాన్‌లో 223 మంది రైల్వే ఉద్యోగులను, నాయకులను అరెస్టు చేశారు.

కోటాలో 62 మందిని అరెస్టుచేశారు.

తాడేపల్లిగూడెంలో కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం

తాడేపల్లిగూడెం, మే 6: తాడేపల్లిగూడెం, పిప్పుళ్ళేశ్వర ఆలయం వద్ద, ఏప్రిల్ 28 న కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావులకు, స్థానిక శాసనసభ్యులు, శ్రీ యూలి ఆంజనేయులు, శ్రీ హరిశ్చంద్రప్రసాద్ (తణుకు) పట్టణ వర్తక సంఘం వారు, వెనుకబడిన తరగతుల సంఘాలు, భారతమాత లేబర్ సంఘం వారు, పూలమాలలు వేసి గౌరవించిరి. తణుకు వెళ్ళుచూ మంత్రి ప్రభృతులు, యిచట కొద్ది సేపు ఆగిరి. వివిధ సంస్థల వారు విజ్ఞాపన పత్రములను సమర్పించిరి.

(స్వ.వి)

సమ్మె చేస్తే రైల్వే సిబ్బందికి కలిగే నష్టాలు: ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 6 : రైల్వే ఉద్యోగులు చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించబడినసమ్మెలో పాల్గొన్నట్లయితే వారి సర్వీసు విచ్ఛిన్నం కాగలదని ప్రభుత్వం నిన్న హెచ్చరించింది.

సర్వీసు విచ్ఛిత్తివలన యీ క్రింది పరిణామాలు సంభవించగలవని కూడా ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు : సర్వీసు విచ్ఛిత్తివలన ఇంక్రిమెంటు వాయిదా పడతుంది. ఆ తేదీకి వున్న సెలవు అంతా మురిగిపోతుంది. పాసులు దెబ్బతింటాయి. రిటైర్ అయినతరువాత వచ్చే లాభాలు తగ్గుతాయి.

సర్వీసు విచ్ఛిత్తితోపాటు ప్రభుత్వం దేశరక్షణ నిబంధనలు, ఆంతరంగిక భద్రతా చట్టంకింద ఉద్యోగులను అరెస్టు చేయడం కూడా జరుగ వచ్చు.

దవర్జన్యాలు విద్రోహ చర్యలకు పాల్పడిన ఉద్యోగులను ప్రభుత్వం బర్తరఫ్ చేస్తుందని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

—:o:—

పరిష్కారం కాని నిరుద్యోగ సమస్య

రాజమండ్రి, మే 6: భారత చైనా మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటయిన బహిరంగ సభలో మహాకవి శ్రీ శ్రీ ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ధరలు అదుపులో ఉండలేదని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని, అన్నారు. చైనా ప్రజలు మనకు శత్రువులు కారన్నారు.

ఆంధ్రప్రదేశ్ భారత చైనా మిత్రమండలి కార్యదర్శి శ్రీ కె. వి. రమణారెడ్డి ప్రసంగించారు. ఎన్నికల విధానాన్ని శ్రీ కాతా జనార్దనరావు విమర్శించారు. విప్లవం ద్వారానే పెద్దమార్పు రావాలన్నారు. శ్రీ వేణుగోపాలరావు మద్దాల నారాయణస్వామి డా. కె. నారాయణరావు ప్రసంగించారు. (స్వ.వి)

బలహీన వర్గాల సహకార సంఘాలు

కర్నూలు, మే 6 : బలహీనవర్గాలవారికి యిళ్ళ స్థలాల పట్టాలు వెన్నెంటనే ఎలాంటి బాధ్యం లేకుండా యివ్వాలని సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు యిక్కడ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కోసలరామ్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసరావు సహకార అధికారులతో సమాలోచనలు జరిపారు. సహకార సంఘాలు ఏర్పాటు చేసి బలహీన వర్గాలకు తోడ్పడవలసిన అవసరాన్ని వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కోసలరామ్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసరావు, శాసనసభ్యులు మద్దూరు సుబ్బారెడ్డి, దామోదరం మునిస్వామి, బి. శేషశయనరెడ్డి, కె. ఇ. మాడప్ప, సమితి అధ్యక్షులు శ్రీయుతులు జి. నాగలక్ష్మి రెడ్డి, తిమ్మారెడ్డి, వంచాని రమణ, పలాది రామయ్య, రామలింగయ్య, ఎస్. కె. లింగం, శివప్రకాశం ప్రభృతులు స్వాగతం చెప్పారు.

అయిదవ ప్రణాళికలో రాష్ట్రంలోని బలహీన వర్గాల సమీకరణకు మూడు కోట్ల రూపాయలు కేటాయించారని, మంత్రి శ్రీ సుబ్బారావు చెప్పారు. కర్నూలు జిల్లాలో 62 సంఘాలు ఏర్పాటు అయినాయని ఆరు లక్షల 30 వేలు యిచ్చారని అన్నారు. మరి రెండు లక్షల రూపాయలకు ప్రతిపాదనలు కలవన్నారు. పరిపాలన ప్రయోజనాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ కో—ఆపరేటివ్ బ్యాంకు,జిల్లా సహకార హోల్సేల్‌టింగ్, సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు యాజమాన్యం బోర్డు రద్దు చేయడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం కొత్తగా ఎన్నికలు జరుగుతాయన్నారు. అహార సహకార సంయుక్త కార్యదర్శి శ్రీ రామస్వామి కూడా చర్చలలో పాల్గొన్నారు. (స్వ.వి)

భారీఎత్తున ఎరువులను దించే యంత్రాలు: విశాఖ రేవులో ఏర్పాటు

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్టణం, మే 6 : ఎరువుల దిగుమతులు అధికమయ్యే అవకాశాల దృష్ట్యా ఎరువులను నౌకలనుంచి యంత్రాలద్వారా భారీఎత్తున దించడానికి విశాఖపట్టణం రేవులో త్వరలో ఏర్పాట్లు జరుగనున్నవి, ఇందువల్ల ఎంతో విదేశమారకద్రవ్యం పొదుపుకాగలదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ ఎరువుల విభాగం సంయుక్తకార్యదర్శి శ్రీమతి అన్నాజార్జి చెప్పారు. విశాఖ, కాండ్ల, మద్రాసు,బొంబాయి రేవులలో భారీ ఎత్తున ఎరువులుదిగే ఏర్పాట్లకు ఐదవ ప్రణాళికలో రు. 15 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. శ్రీమతి అన్నాజార్జి మొన్న ఇక్కడకు వచ్చి, పోర్టుట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ బి. కె. రాజులోను, ఇతర అధికారులలోను సంప్రదింపులు జరిపారు. రేవులలో ప్రారంభమైంది.

ఎరువులను దించే యంత్రాల ఏర్పాటుకు కొన్ని స్థలాలను ఆమె తనిఖీ చేశారు. ప్రారంభంలో ఎరువులను మధ్యతరహాగా దించే పద్ధతిని ఏర్పాటు చేస్తారు. అవుటర్ హార్బర్ ఫార్టిలయ్యాక, చాలా నౌకలు చేరేసమయానికి ఈ పద్ధతిలో మార్పుచేస్తారు. ప్రస్తుతం ఈ రేవులో మూడున్నర లక్షలటన్నుల ఎరువులను దించుతున్నారు. ఇది ఏడున్నర లక్షటన్నులు అవుతుంది. గత ఏడాది దేశంలోని అన్ని రేవులలోను 36 లక్షల టన్నులను దించారు. భారీఎత్తున ఎరువులను దించే పద్ధతిలో మధ్య తరహాగా 2500 టన్నులను దించవచ్చు. ఈ యంత్రాల ఏర్పాటుకు ఏడాదిపడుతుంది. దీనినిర్మాణం కాండ్లా,హల్దియాలో ప్రారంభమైంది.

కర్నాటక ప్రభుత్వానికి కేంద్రం ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, మే 6: కేంద్ర ప్రభుత్వం నూరు కర్నాటక ప్రభుత్వానికి దిగుమతి భర్చులకు అవసరమయిన మొత్తాన్ని అడ్వాన్సుగా ఇవ్వడానికి అంగీకరించడంతో రిజర్వు బ్యాంకికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ఒవర్ డ్రాఫ్టును చెల్లగట్టారు. దానితో కర్నాటక ప్రభుత్వం చెక్కులను రిజర్వు బ్యాంకు వారు నేటి నుంచి ఆమోదిస్తున్నారని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

కర్నాటక ఆర్థిక మంత్రి శ్రీ పూర్వాడే ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ ప్రభృతులతో సమాలోచనలు జరిపారు.

కేరళ ప్రభుత్వంతో కర్నాటక ప్రభుత్వం వలెనే ఆర్థికంగా క్లిష్ట స్థితిలో వుంది. పరిశిల్పులను కూడా రిజర్వు బ్యాంకు నిరాకరిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అడియోటి కూడా నేటి ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రిని కలుసుకున్నారు. కేరళకు కూడా కేంద్రం ఆర్థిక సహాయం చేయగలదన్న ఆశాభావం వారు వ్యక్తం చేస్తున్నారు.

డా. రాఘవేంద్రరావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ, సంక్రమ కంట్రోల్ లకు సంబంధించి డైరెక్టర్ పదవిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఈ పదవిని వెంటనే ఏర్పాటు చేస్తారు. ఈ డైరెక్టర్‌కు రు. 1550—1900 స్కేలు ఇస్తారు. ఈ పదవి వైద్యం, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ హోదాకుసమానం.

డాక్టర్. డి. రాఘవేంద్రరావును ఆరోగ్య కుటుంబనియంత్రణ, మలేరియా కంట్రోల్ విభాగం డైరెక్టర్ పదవిలో నియమించారు. శిక్షణలో వుండగానే ఆయన ఈ పదవిని స్వీకరిస్తారు.

వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ పదవిని వైద్యసర్వీసుల డైరెక్టర్‌గా మార్చారు. ప్రస్తుతం వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్‌గా ఉన్నడాక్టర్ ఎన్. ఆర్. వి. స్వామి వైద్య సర్వీసుల డైరెక్టర్‌గా వుంటారు.

బ్రిటిష్ ప్రధానికి శ్రీమతి గాంధి లేఖ

లండన్, మే 6 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్‌కు వ్రాసిన లేఖలోని విషయాలు తెలుస్తున్నవి.

యుద్ధంలో ఇబ్బంది పడిన దేశాలు, ముఖ్యంగా భారత బంగ్లాదేశ్, సిరియా త్రైపాక్షిక చర్చలద్వారా సరిచేసి శ్రీమతి గాంధి ఈ లేఖలో శ్రీ విల్సన్‌కు వివరించారని తెలుస్తోంది.

భీమవరం భూమి తనఖా బ్యాంకు భవనం

భీమవరం, మే 6: సహకార భూమితనఖా బ్యాంకు భవనం పై నిర్మించిన మొదటి అంతస్తును పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు ప్రారంభోత్సవం చేశారు. శాసన సభ్యులు శ్రీ కె. విజయరామరాజు అధ్యక్షత వహించారు. శాసనమండలి సభ్యులు శ్రీ వై. నారాయణస్వామి, శ్రీ తిమ్మరాజు, శ్రీ సంగయ్యనాయుడు ప్రసంగించారు. శ్రీ వేగేశన వెంకటసోమరాజు సందర్శన సమర్పణ చేశారు. (స్వ.వి)

ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తూ రైల్వేమంత్రికి టెలిగ్రాములు

న్యూఢిల్లీ, మే 6: రైల్వే సిబ్బంది తల పెట్టిన సమ్మెను ఎదుర్కొనడానికి తీసుకున్న చర్యలను అభినందిస్తూ, దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి రైల్వే మంత్రి శ్రీ ఎస్. ఎస్. మిశ్రాకు పరంపరగా టెలిగ్రాములు అందినవి. తాము తీసుకున్న చర్యలు స్థైర్య, దృఢమైన వైఖరితో ప్రభుత్వం నైతిలగడాని ఆ టెలిగ్రాములలో పేరొంగబడ్డాయని అధికారికంగా తెలుపబడింది.

నిన్నటి రోజంతా సమస్యపై పార్లమెంటు సభ్యులు శ్రీ మధు దండవతే, కలుగుమని, రైల్వే సిబ్బంది న్యాయమైన కోర్కెలపట్లనూ ప్రభుత్వం ఇరుకునే అనాదరించినందువల్ల భగ్నమైన పరిస్థితిని దృష్టంగా మొదలైనదాని అరికట్టడం కోరారు. తాము అన్ని విధాలా సహకరించగలమని వారు హామీ ఇచ్చారు.

బొగ్గుగనుల సంస్థ చర్యలు

కలకత్తా, మే 6: రైల్వే సిబ్బంది సమ్మె వల్ల నెలరాయే పరిస్థితిని ఎదుర్కొనేందుకు బొగ్గు గనుల సంస్థ అన్ని యంత్రాలనున్ను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అధికార ప్రతినిధి నిన్న యిక్కడ పత్రికల వారికి తెలిపారు.

రైల్వే సిబ్బంది సమ్మె మరి మరికొన్ని రోజులు కొనసాగితే పరిశ్రమలు మూతపడుతాయి. బొగ్గు గనుల సంస్థ తన

యు. పి. లోకోషెడ్లకు సైనిక నిపుణుల తరలింపు

లక్నో, మే 6 : రైల్వే ఉద్యోగుల వెనకటి సమ్మె దృష్ట్యా ఉత్తరప్రదేశ్‌లోని లోకోషెడ్‌ల నిర్వహణకు 40 మంది సైనిక సాంకేతిక నిపుణులను పంపించడంజరిగింది.

రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ కువల్ నివ్వుఇక్కడ ఈవిషయాన్నివెల్లడిస్తూ మే 8 నుంచి రైల్వే ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభమయినట్లయితే రైళ్లను నడపడానికి ప్రాంతీయ సైన్యాన్ని నియోగించగలమన్నారు.

భద్రాచలం, మే 6 : భద్రాచలంలో త్యాగరాజ ఆరాధనకు శ్రీ ఎం. బాలమురళీకృష్ణ ప్రారంభోత్సవం చేశారు. కార్యదర్శి శ్రీ ఎం. వి. పాగడ్ స్వాగతం చెప్పారు. త్యాగరాజస్వామి చిత్రపటాన్ని పూజించారు. శ్రీ బాలమురళీకృష్ణ గాత్రి కచ్చేరి చేశారు.

కర్నాటక ప్రభుత్వం చెక్కులు: రిజర్వు బ్యాంకి తిరస్కృతి

బెంగుళూరు, మే 6 : కర్నాటక ప్రభుత్వం చెక్కులపై డబ్బు చెల్లించడాన్ని రిజర్వు బ్యాంకి నిలిపి వేసింది. కేంద్రప్రభుత్వం విధించిన పోవర్ డ్రాప్ పరిమితిని కర్నాటక ప్రభుత్వం మించిపోవడంతో రిజర్వు బ్యాంకి ఈ చర్యకు పాల్పడింది.

రాష్ట్రప్రభుత్వం మేనెల జారీచేసిన చెక్కులను రిజర్వుబ్యాంకి తిరస్కరించినట్లు తెలియవచ్చింది. రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ ఎం.వై. ఘోర్పాడె, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సతీష్‌చంద్ర ఈ విషయమై కేంద్రప్రభుత్వంతో చర్చలకోసం ప్రస్తుతం న్యూఢిల్లీలో వున్నారు.

రాష్ట్రప్రభుత్వం గత ఏడాది దుర్భిక్ష నివారణ కార్యక్రమాలపై ఖర్చుపెట్టిన 63 కోట్ల రూపాయలలో 43 కోట్ల రూపాయలను మాత్రమే కేంద్రప్రభుత్వం ఆ తర్వాత యిచ్చింది. మిగతా 20 కోట్ల రూపాయలను చెల్లించకపోవడంవల్ల రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని చెబుతున్నారు. రాష్ట్రప్రభుత్వోద్యోగులకు చాలామందికి మే 1న జీతాలు చెల్లించివేశారు. పించనుదారులకుమాత్రంచెల్లించడం యిప్పుడు రిజర్వుబ్యాంకి చర్య మూలంగా కొంత ఆలస్యం కావచ్చు.

హైదరాబాద్‌లో పేలుడు ప్రమాదం: ముగ్గురు దుర్మరణం

హైదరాబాద్, మే 6 : మొన్నరాత్రి ఇక్కడ ఒక ఇంటిలో బాణసంచాపేలుడు సంభవించడంతో ముగ్గురు దుర్మరణం పాయినారు. బాణసంచా నిల్వచేసి వుంచబడిన గదిలో నిద్రిస్తున్న ఒక మహిళను ఆమెకుమార్తెకు (వయస్సు 16 సంవత్సరాలు) ఆమె కుమారునికి (వయస్సు 9 సంవత్సరాలు) శరీర మంతాకాలిపోయింది. వారుముగ్గురు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చిన తర్వాత నిన్న మరణించారు. ఇంటి వరండాలో నిద్రపోతున్న ఆ మహిళభర్త, మరో శిశువు ప్రమాదం నుంచి బయటపడ్డారు. పేలుడు కారణాలను గురించి దర్యాప్తు జరుగుతోంది.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు: తెనాలి సభ తీర్మానం

తెనాలి, మే 6 : మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన అఖిల భారత వ్యవసాయ కార్మికుల మహాసభలు నిన్నరాత్రి ముగిశాయి.

అయిదుగురు వున్న కుటుంబానికి రెండు పంటలు పండే భూమి 15 ఎకరాలుమాత్రమే వుండాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పెంచాలని చెబుకబడిన ప్రాంతాలలో కూలి రేటు రూ 4 నుంచి రు 7 వరకు వుండాలని వాణిజ్య పంటల ప్రాంతంలో ఈ రేటు 7 నుంచి 10 వరకు వుండాలని కోరుతూ మహాసభ తీర్మానించింది. సెమ్యూల్డు కులాల, తరగతుల, వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి కూడా కొన్ని తీర్మానాలను ఆమోదించారు.

కేరళ భూసంస్కరణల చట్టంలో మాదిరిగా కవులుదార్లకు సాగుచేసే భూమిపై సర్వ హక్కులు కలుగ జేయాలని కూడా మహాసభ కోరింది.

మహాసభ అనంతరం పురవీధులగుండా పెద్ద పూరేగింపు జరిగింది. ఆ తర్వాత వి. ఎస్.ఆర్.కళాశాల ఆవరణలో శ్రీ కట్టమూత్తు అధ్యక్షతన జరిగిన ఒహిరంగ సభలో శ్రీయుతులు చంద్ర రాజేశ్వరరావు, ఎం. ఎస్.గోవిందన్ నాయర్, జడ్. ఏ. అహ్మద్, పి. కోడియన్, వి. శ్రీకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల నుంచి 1100 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరయినారు.

—:o:—

ఢిల్లీలో అల్లర్లు జరిగిన ప్రాంతం: ప్రధాని ప్రభృతుల సందర్శన

న్యూఢిల్లీ, మే 6: అల్లర్లు జరిగిన పహార్‌గంజ్ ప్రాంతంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నిన్నరాత్రి పర్యటించారు.

న్యూఢిల్లీ, మే 6 : విదేశీ కరెన్సీ నిబంధనల చట్టంకింద 1974 మార్చిలో అధికారులు 195 చోట్ల సోదాలు జరిపి రు. 5,59,948 భారత కరెన్సీని, రు. 56,342 విలువగల విదేశీ కరెన్సీని స్వాధీనపరచుకున్నారు.

కనిపించుటలేదు

నా కుమారుడు రాంబాబువయస్సు11సంవత్సరములు, చామనఛాయ. ఎత్తు మూడున్నర అడుగులు. కోలముఖం. బక్కపల్చన. 4 వ తరగతి చదువుచున్నాడు. తెలుగుమాట్లాడును. తేదీ 1.5.74 న యింటినుండి వెళ్లి కనిపించుట లేదు. ఈ బాలుని ఆచూకీ తెల్పి, అప్పజెప్పిన వారికి రు. 116లు బహుమతి యివ్వగలము. ఇట్లు తండ్రి:పస ఏమార్తిసత్యనారాయణ,అంజన్ పల్లిటివారు.మిర్యాలగూడతాలూకా,నల్గొండ జి. లేక కేరాన్ కె.రాంరెడ్డి,సర్పంచ్,అంజన్‌పల్లి.

ప్రప్రథమ సెక్స్ విజ్ఞాన చిత్రం
మే 10 విడుదల !
ఉదయం ఆటలో



లవ్‌తో డిజైన్స్!
లవ్‌తో ఫ్యాషన్స్!!
లవ్‌తో కలర్స్!!
ఫ్యాషన్ వస్త్రాలకు ప్రత్యేక షోరూమ్
ఫోకూలరిం
లవ్‌లీ షోరూమ్
బీసెంట్‌రోడ్....గవర్నర్‌పేట....
విజయవాడ-2

మరణం

జనాబ్ ఎస్. ఎ. వహీద్‌ఖాన్
పార్టనర్,స్యూటాకీపిక్చర్‌ప్యాలెస్,నెల్లూరు
5 వ తారీఖు ఆదివారం
రాత్రి 2.30 గం. కు మరణించినారు.

ఆంధ్రా యూనివర్సిటి—ప్రకటన

1974 బ్యాచ్‌లో నిర్వహించబడనున్న ఈ క్రింద తెలిపిన పరీక్షలు దానికెదురుగా తెలిపిన తేదీలలో ప్రారంభము కాగలవు. ఈ పరీక్షలకు దరకాస్తు చేసిన అభ్యర్థులు తాముఎన్నుకొన్న కేంద్రములకు ఆయా పరీక్షల ప్రారంభమునకు ఐదు రోజులు ముందుగావెళ్లి, సదరుకేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్లకు తగిన గుర్తింపు పత్రములు చూపి, తమ హాల్‌టిక్కెట్లను, టైమ్‌టేబుల్ కాపీలను స్వయంగా తీసుకోవలెను. టైమ్‌టేబుల్ కాపీలకొరకువచ్చే ఏఅభ్యర్థన కూడ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో పరిశీలించబడదు. కాని ఆంధ్రప్రదేశ్‌కు వెలుపల నున్న అభ్యర్థులు మాత్రం ఆయా పరీక్షల ప్రారంభమునకు 15 రోజులు ముందుగా స్వంతవిరునామా వ్రాసి, స్టాంపులు అంటించిన కవరును యూనివర్సిటి ఆఫీసుకు పంపి టైమ్‌టేబుల్ కాపీలు పొందవచ్చును.

నాన్—సెమిస్టర్ పరీక్షలు

ఎం. ఏ. (అన్ని బ్రాంచీలు), ఎం. కామ్. (ప్రీవియస్).	22—7—74
ఎం. ఏ (అన్ని బ్రాంచీలు), ఎం. కామ్. (ఫైనల్)	8—7—74
ఎం. బి. ఎ.	8—7—74
పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమాయిన్ కోఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్	8—7—74
బాచలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్	8—7—74

Endt No. B III. SUP. 41739/74 Dt. 29—4—74



కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు హక్కుదార్లు మరియూ పంపిణీదారులు. అశోక్‌కుమార్ ఫిలిమ్స్.

ఉతికిన ప్రతిసారి...
ప్రకాశవంతంగా, పరిశుభ్రంగా వుండేవి



బూన్‌తో ఉతికినవి మాత్రమే

'బూన్' పరిశుభ్రంచేసే బట్టల నమ్మునే ఎల్లవేళలా వాడతాను.
వ్యాపార వివరాలకు వ్రాయండి.

UP
యూనియన్ హోమ్ ప్రొడక్ట్స్
మెంగుళూరు-3

వ్యాపార వివరములకు వ్రాయగోరదమైనది.

విద్యార్థుల విదేశ ప్రయాణాలా?

కర్ణా ట్రావెల్స్
విద్యార్థి సలహా విభాగాన్ని సంప్రదించండి.

యూనివర్సిటీ ఎన్నిక, ప్రవేశ విభాగాలు, "స్కూలర్ షిప్"లు, అమలైన చదువులు, ప్రత్యేక కోర్సులు — ఈ క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి "కర్ణా ట్రావెల్స్" విద్యార్థులకు ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పరచింది. మీకోసమే ఈ వివరాలను "కర్ణా ట్రావెల్స్" మీకు అమలైన పద్ధతిలో సేకరించి అందిస్తుంది. అదేవలె విద్యార్థి సలహా విభాగాన్ని సృష్టించి మీకు ఎక్కడెక్కడ సేవలేయ సంకల్పించిన "ట్రావెల్ ఏజన్సీ" జంటనగరాలలో ఇది ఒక్కటే.

విదేశాలకు వెళ్ళాలనుకుంటున్నారా?

"కర్ణా ట్రావెల్స్"కు ఉదయం గం. 9-30 నుంచి సాయంత్రం గం. 5-30 లోపల కలుసుకోండి. మీ విద్యార్థి సలహా విభాగము మీ విదేశ ప్రయాణానికి మొదటినుంచి చివరివరకు సహాయపడతారు.

ఉత్తమమైన "ట్రావెల్ ఏజన్సీ" నుంచి ఉదాత్తమైన సేవ

KARNA TRAVELS
(శ్రీరామ్ సంస్థ)
హోటల్ పార్క్‌లేన్ బిల్డింగ్ సికిందరాబాద్
టెలిఫోన్ : 75082 78898 FDSH-KT-745TE

ఆరోగ్యమునకు మరియు బలమునకు
సాధన వారి
నాలుగు ప్రఖ్యాత ఔషధములు
• సాధన మృతసంజీవని • మహాద్రాక్షారిష్ట
• సాధన సారిబాది సల్వ • సాధన శుక్రసంజీవన్

అధ్యక్ష డా॥ జోగేష్ చంద్ర ఘోష్,M.A. — ఆయుర్వేద—శాస్త్రి, F.C.S. (London), M.C.S. (America), లోగడ భాగల్పూరు కాలేజి రసాయనశాస్త్ర ప్రొఫెసర్.



కలకత్తా సెంటర్ డా॥ నరేష్ చంద్ర ఘోష్ M.B.B.S. (Cal.) ఆయుర్వేదాచార్య.

సాధన ఔషధాలయ - ఢాకా
కలకత్తా — 48

సాధన సారిబాది సల్వ
ఎవర్ సక్రమంగా పనిచేయకుండుట, పైత్యరసం క్రమముగా లేకుండుట, రక్తంలో అపరిశుభ్రత, కొన్ని వేళల ఉగ్రమైన వ్యాధిని తెచ్చిపెడ్డగలవు. ఈ వ్యాధిగ్రస్తులు తమను జీవితాంతము అశక్తులను చేసే ప్రమాదకరమైన వ్యాధి-రుమేటిజమునకు కూడా లోనుగావచ్చును.

సాధన సారిబాది సల్వ ఈ వ్యాధికి నిర్వివాదితమైన గొప్ప చికిత్స. ఇది లివర్ క్రమంగా పని చేసేట్లు చేస్తుంది. పైత్యరసమును సరిచేస్తుంది. రక్తంలోని అపరిశుభ్రతను పోగొట్టుతుంది. ఇంచుకాకుండ జీర్ణకోశాన్ని బలిష్ఠ, అరకిని వృద్ధిపరిచి జీర్ణశక్తిని పెంపొందిస్తుంది.

అతి స్వల్పకాలంలోనే ఆరోగ్యమును, బలమును, శక్తిని అద్భుతంగా అభివృద్ధిపరిస్తుంది.

మరలా మీ జీవితం ఆరోగ్యంతోను, ఉత్సాహంతోను కళకళలాడుతుంది.

సాధన శుక్ర సంజీవన్
నరములకు బలము, శక్తినిచ్చు ఔషధము.

ఈ లోపాల్లో ప్రజలు తమ నిత్యజీవనపోరాటానికి కష్టించి పని చేయవలసి యున్నది. ఇట్లు పనిచేయుటవలన కలుగు అశక్తతను పరిహరించుటకు వారికి తగిన ఆహారం లభించి ఎక్కడనుంచి వస్తుంది! దీనివలితంగా ఆధునికకాలంలోనే వారి నరములు బట్టలేక, వారి ఆరోగ్యం దెబ్బతింటుంది.

సాధారణముగా, అనవసరంగా గుర్తు దీనికి ప్రాధాన్యతలన అలాంటిలోనే బలహీనత తెచ్చిపెట్టుతుంది. నరములు బలహీనపడితాయి. యువ్వనములోనే శక్తి, వాసిక తగ్గిపోతాయి. దీనివేధించినవారికి శక్తిసమర్థ ఉండదు మరియు జీవితానందం పొందలేరు. సంతోషం లేకుండా బలహీనంగా, శక్తి కోల్పోయిన జీవితం నిజానంతంగాదు. ఇలాంటి జీవితం బాధాకరంగా వుంటుంది.

సాధన
మృతసంజీవని
&
మహాద్రాక్షారిష్ట

ఈ రెండూ రెండు మహా శక్తివంతమైన టానిక్కులు. వీనికి అద్భుతమైన శక్తులు గలవు.

ఇవి ప్రశస్తమైన ఆయుర్వేద నియమములతో, ఉయనికి ఆరోగ్య విధానములలో — పిల్లలు బలహీనులకు మరియు ప్రయాణంలోనూ పాలివారు స్త్రీలకు లోంతో శక్తి నిచ్చగల ఔషధములు.

వాని వలన పెరుగు దారుఢ్యము, శక్తి మరియు బలము అద్భుతంగా పొందవచ్చును.

ప్రాంతీయ : 17ఎ, బ్రాడ్వే, మద్రాసు—1. * అనిల్ లోక్, సాగర్ లాడ్జ్ బిల్డింగ్స్, హైదరాబాద్.
ఆంధ్రాకు సోల్ ఏజెంట్లు : శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు, 30/58, నెహ్రూ రోడ్, పి.టి. రోడ్డు, గుంటూరు. బ్రాంచ్ :10-10, రాజావీధి, విజయవాడ—520001.

ఎస్ట్రెలా-శక్తి

మీ ట్రాన్సిస్టర్ మరియు టార్చిలో ఎస్ట్రెలా-శక్తి యొక్క చమత్కారం చూడండి!

ఎస్ట్రెలా బ్యాటరీల శక్తి. బిందువులో సింధు వంటిది ఎస్ట్రెలా బ్యాటరీస్ లి., బొంబాయి 400 019
CMEB-2-203 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.